## మక్కాలో హై అలర్ట్






# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:22 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు గురువారం17 సెప్టెంబర్ , 2026 పేజీలు:12 వెల:10రూ/-


## భారత యుద్ధనౌకకు పాక్ నౌక ఢీ

పాకిస్థాన్ పై భారత్ ఆగ్రహం



న్యూఢిల్లీ: పాకిస్తాన్ తీరుపై భారత ఆగ్రహం వ్యక్తం చేసింది. 15 సంవత్సరాల క్రితం ఏడెన్ గల్ఫ్‌లో ఇలాంటి ఘటనే ఉద్రిక్తతలకు దారితీసిన తర్వాత, అంతర్జాతీయ జలాల్లో ఒక పాకిస్తానీ నౌక భారత నౌకాదళ యుద్ధనౌకను ఢీకొన్న ఘటనపై న్యూఢిల్లీ ఇస్లామాబాద్ ఉన్నత రాయబారిని పిలిపించింది. అయితే, భారత నౌకాదళ యుద్ధనౌకకు ఎలాంటి నిర్మాణపరమైన నష్టం, సిబ్బందికి గాయాలు కాలేదని అధికారులు పేర్కొన్నారు. పాకిస్తానీ నావికా దళాల ఆమోదయోగ్యం, వృత్తివిరుద్ధమైన ప్రవర్తన వల్లే ఈ ఢీకొనడం జరిగిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.గత ఏడాది జరిగిన ఆపరేషన్ సింధూర్(తర్వాత వివరాలు2లో..

## ఫాంహౌస్ భూముల వ్యవహారంపై

# విచారణకు ఆదేశాలు

- ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆరోపణ
- నెల రోజుల్లో విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచన
- ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతామని సీఎం ప్రకటన
- కల్వకుంట్ల కుటుంబానికి 439 ఎకరాలు ఉన్నాయని వెల్లడి


హైదరాబాద్: 22ఏతో ప్రభుత్వం వేధిస్తోందని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారని.. అది నిజం కాదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. 22ఏ నిషేధిత భూముల అంశంపై శాసనసభలో సీఎం మాట్లాడారు. ప్రతిపక్షాల ఆరోపణలు నిజం కాదని చెప్పేందుకే ఈ అంశంపై చర్చ చేపట్టామన్నారు. ప్రధాన సమస్యలపై చర్చ నుంచి తప్పించుకునేందుకే విపక్షం యత్నిస్తోందన్నారు. చర్చ జరిగితే 22ఏ విషయంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవకతవకలు బయటపడతాయని భావించే పక్కదోవ పట్టిస్తున్నారన్నారు"భూముల సమస్య వారసత్వంగా ఎలా వచ్చిందనే దానిపై చర్చ జరగాలి. నిజాం సర్కారు, ఉమ్మడి రాష్ట్రంలోని సమస్యలు, 22ఏ జాబితా సమస్యలు, కోర్టుల తీర్పులు వంటి అంశాలపై చర్చ చేపట్టాలి. కొందరు కొల్లగొట్టిన వేల ఎకరాల వివరాలను సభ ముందు ఉంచుతా. ధరణి పేరిట దోపిడీ జరిగి రూ.లక్షల కోట్ల ఆస్తి కొందరి చేతుల్లోకి మారింది. నిషేధిత భూముల సమస్యను మరింత జటిలం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సృష్టించిన భూతం



అందరినీ మింగేస్తుందని ఆయనపై కక్షాపూరిత ఆలోచనతో అబద్ధాలు ప్రచారం చేశారు. శ్రీనివాస్‌రెడ్డిది ఎంత బాధ్యతో ప్రభుత్వానిదీ అంతే బాధ్యత. ఈ సమస్యపై చర్చించి పరిష్కారానికి కృషి చేయాలి. సభ్యులు సూచన చేస్తే పేదలను ఆదుకునేందుకు మంచి నిర్ణయం తీసుకోవచ్చు. ప్రభుత్వ ప్రతిపాదిత అంశాలను పరిశీలించి వివరాలు2లో..

## మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థాన

# వేడుకలకు చంద్రబాబు



- రేపు వారణాసి వెళుతున్న సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై వారణాసిలో ప్రత్యేక కార్యక్రమం
- 'సేవా సంకల్ప్ అభియాన్'కు హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- పర్యటనలో భాగంగా కాశీ విశ్వనాథుని దర్శించుకోనున్న సీఎం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం (సెప్టెంబరు 17) వారణాసిలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజావా ప్రస్థానాన్ని పురస్కరించుకుని కాశీలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ అందించిన సేవలకు గుర్తుగా దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారుఇందులో భాగంగా ప్రధాని రాజకీయ జీవితంతో ముడిపడిన వారణాసి, ఆయన స్వస్థలం వాద్‌నగర్‌ను కలుపుతూ 'వారణాసి--వాద్‌నగర్ సేవా యాత్ర'ను చేపట్టారు. యువత, ప్రజాప్రతినిధులు, సేవా సంస్థల భాగస్వామ్యంతో జరిగే ఈ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని సేవా యాత్రను ఫ్లాగ్ ఆఫ్ చేస్తారు. దేశాభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి అంశాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి వివరాలు2లో..

## వివేకా హత్య కేసు నిందితులకు


# సీబీఐ కోర్టులో ఎదురుదెబ్బ

డిశ్చార్జ్ పిటిషన్లు వేసిన గంగిరెడ్డి, ?

ఉమాశంకర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి

పిటిషన్లకు విచారణార్హత లేదన్న కోర్టు

నిందితులపై అభియోగాలు విచారణకు అర్హమైనవేనని స్పష్టీకరణ



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో నాంపల్లిలోని ప్రత్యేక సీబీఐ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. తమపై నమోదైన తీవ్ర అభియోగాల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ ప్రధాన నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లను న్యాయస్థానం నిర్ద్వంద్వంగా కొట్టివేసింది.కేసులో ఏ1 ఎర్ర గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్ రెడ్డి, ఏ6 గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు డిశ్చార్జ్ పిటిషన్లను సమగ్రంగా విచారించిన కోర్టు, వాటికి ఎలాంటి విచారణార్హత లేదని తేల్చిచెప్పింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లు, సాంకేతిక ఆధారాలు, సమర్పించిన సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... నిందితులపై ఉన్న అభియోగాలు విచారణకు అర్హమైనవేనని స్పష్టం చేసింది.

# ఏపీ వైపు అల్పపీడనం.. వర్ష సూచన

ఉత్తరాంధ్రకు వర్ష సూచన


ఉత్తర అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

శనివారం సాయంత్రానికి అల్పపీడనం ఏర్పాటుకు సూచనలు

ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీరాల వైపు కదిలే అవకాశం

ప్రభావంతో వచ్చే వారం రాష్ట్రంలో వర్షాలు కురిసే ఛాన్స్

రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారిక వెల్లడి



**అమరావతి:** ఏపీ తీరం దిశగా అల్పపీడనం.. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్ప దేందుకు అనువైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరి తల ఆవర్తనం ప్రభావంతో శనివారం (సెప్టెం బర్ 19) సాయంత్రం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిందిఈ అల్పపీడనం రాబోయే 3-4 రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ క్రమంగా బలపడనుందని అధికారులు తెలిపారు. అనంతరం ఇది దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాల వైపు పయనించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని కదలికలను నిరంతరం గమనిస్తున్నట్లు పేర్కొన్నారుఈ అల్పపీడనం ప్రభావంతో వచ్చే వారంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. వాతావరణ మార్పులను ఎప్పటికప్పుడు ప్రజల కు తెలియజే స్తామని, ప్రజలు వివరాలు2లో..

# యూపీఐ ఛార్జీల వివాదం.. కేంద్రం స్పష్టత




**ఢిల్లీ:** యూపీఐ లావాదేవీలపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మర్చంట్ డిస్కౌంట్ రేటును విధించడంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇందులో ఎలాంటి విదేశీ ఒత్తిళ్లు లేవని.. తాము స్వతంత్రంగా తీసుకున్న నిర్ణయమని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఆర్థికంగా నిలదొక్కుకోగలిగే.. అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను సృష్టించడమే ఈ కొత్త విధానం వెనుక ఉన్న లక్ష్యమని పేర్కొంది. స్వయం సమృద్ధి, సమ్మిళితమైన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను అభివృద్ధి చేయడానికే ఈ ఆలోచన చేసినట్లు తెలిపిందిరూ.2వేల్లోపు లావాదేవీలకు ఎలాంటి ఛార్జీలూ వర్తించబోవని, ఆపైబడిన నిర్దిష్ట లావాదేవీలకు మాత్రం 0.4 శాతం ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని ఎన్‌పీసీఐ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అక్టోబర్ 15 నుంచి ఈ ఛార్జీలు అమల్లోకి రానున్నాయని వెల్లడించింది. అలాగే, వ్యక్తుల మధ్య జరిగే నగదు లావాదేవీలు (ౡ2ౡ), రూ.2000లోపు వ్యాపార చెల్లింపులు (ౡ2వీ) ఎండీఆర్ పరిధిలోకి రావని స్పష్టంచేసింది. ఈ ఛార్జీలపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని జీరో ఎండీఆర్ పాలసీని అమెరికా పేమెంట్ కంపెనీలు ఎప్పటినుంచో వ్యతిరేకిస్తున్నాయని, ఆ కంపెనీల ఆకాంక్షలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం ఈ మార్పు చేసిందని ఆ పార్టీ దుయ్యబట్టింది యూపీఐ ఛార్జీలు.. రాబిన్ హుడ్‌తో పోల్చిన పేటీఎం సీఈఇది యూపీఐ ట్యాక్స్: రాహుల్ గాంధీకాగా.. ఈ ఛార్జీలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు చేశారు. దీనిని 'యూపీఐ ట్యాక్స్' (ఖూ×ఖఇ)గా అభివర్ణించారు. ఈ మేరకు వీడియో సందేశం విడుదల చేశారు. అందులో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గురించి ప్రస్తావించారు. "మీరు ఏ పక్షంవైపు (ూవట్ శీతీ =అస్త్రష్ట్ర) మొగ్గుచూపుతారని ఒకసారి ఇందిరాగాంధీకి ప్రశ్న ఎదురైంది. నేను ఎటువైపు మొగ్గుచూపను.. నిటారుగా (ూశ్రీఘఅస్త్రష్ట్ర) ఉంటానని ఆమె సూటిగా బదులిచ్చారు. కానీ, మోదీజీ (ూవీ వీశీఎఱ) భిన్నమైన వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఆయన ఏ పక్షం వైపు వెళ్లకుండా.. ట్రంప్ ముందు తలవంచుతున్నారు. ప్రతి భారతీయుడిపై యూపీఐ ట్యాక్స్ విధించి, ఆ డబ్బును అమెరికాకు ఇస్తున్నారు. మోదీజీ అమెరికా ముందు తలవంచడం వివరాలు2లో..

# ప్రైవేటుకు ధీటుగా సర్కారీ బడుల తీరు

నెల్లూరులో ఆధునికీకరించిన ఆర్ఎస్ఆర్, డీఎస్ఆర్ ప్రభుత్వ స్కూళ్లను ప్రారంభించిన మంత్రి

వీపీఆర్ ఫౌండేషన్ రూ.8.3 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆర్ఎస్ఆర్ స్కూల్‌కు కార్పొరేట్ హంగులు

డిజిటల్ తరగతులు, రోబోటిక్స్

ల్యాబ్, సింథటిక్ క్రీడా ప్రాంగణం వంటి ప్రత్యేకతలునేతలు



**అమరావతి:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా నెల్లూరు నగరంలో మరో ముందడుగు పడింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అత్యంత ఆధునికంగా అభివృద్ధి చేసిన రెండు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన నెల్లూరు చేరుకోగా, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహా పలువురు జిల్లా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.ముందుగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చెందిన వీపీఆర్ ఫౌండేషన్ అందించిన రూ.8.3 కోట్ల ఆర్థిక సహకారంతో సమూలంగా ఆధునికీకరించిన ఆర్.ఎస్.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నూతన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు.అనంతరం పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారుకార్పొరేట్ హంగులతో ఆర్ఎస్ఆర్ స్కూలవీపీఆర్ ఫౌండేషన్ నిధులతో రెండు అంతస్తుల్లో నిర్మించిన ఈ పాఠశాలలో మొత్తం 43 తరగతి గదులను అందుబాటులోకి తెచ్చారు. డిజిటల్ బోధన కోసం ప్రతి గదిలో ఎల్ఈడీ స్క్రీన్లు, ఆధునిక బెంచీలు ఏర్పాటు చేశారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ప్రయోగాత్మక, సాంకేతిక విద్య అందించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ వివరాలు2లో..

## భారత యుద్ధనౌకకు పాక్ నౌక ఢీ

మొదటి పేజి తరువాయి

భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతలు అత్యంత గరిష్ట స్థాయిలో ఉన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. అరేబియా సముద్రంలో ఆరు నెలల్లో ఇది రెండవ సంఘటన కేంద్ర వర్గాలు తెలిపాయి. ఏడెన్ గల్ఫ్ సమీపంలో సముద్రపు దొంగల నిరోధక, నిఘా మిషన్ల కోసం మోహరించిన భారత నౌకాదళ ఆస్తులకు పాకిస్తాన్ నౌకాదళ యుద్ధనౌకలు ప్రమాదకరమైన సమీప విన్యాసాలకు ప్రయత్నించాయి. సైనిక విన్యాసాలు, కదలికలు, దళాల తరలింపుల గురించి ముందస్తు సమాచారం అందించడానికి సంబంధించి 1991లో రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంలోని 10వ అధికరణాన్ని పాకిస్థాన్ నౌక తీరు స్పష్టంగా ఉల్లంఘించేలా ఉందని భారత్ తన ప్రకటనలో పేర్కొంది.

## ఫాంహౌస్ భూముల ం
## వ్యవహారంపై విచారణకు ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

సలహాలు సూచనలు ఇవ్వాలి" అని రేవంత్ కోరారు.ఆ నిబంధనలే అమలు చేస్తున్నాఅసెంబ్లీ వద్ద పోలీసులు, మహిళలను కించపరిచేలా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిం చారని సీఎం విమర్శించారు. అర్ధనగ్న ప్రదర్శనలతో పోలీసులను దూషించారని.. స్పీకర్‌ను ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడారన్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సభ్యులను సమావేశాల నుంచి స్పీకర్ బహిష్కరించారని చెప్పారు. సభ నిర్వహణపై గత ప్రభుత్వం కమిటీని నియమించి నిబంధనలు పెట్టిందన్నారు. సభలో ప్లకార్డులు, నినాదాలు ఉన్న ఫ్లెక్సీలు, దుస్తులతో రావొద్దని నిబంధనలు పెట్టారని... వాటినే అమలు చేయాలని అసెంబ్లీ సెక్రటరీ ద్వారా స్పీకర్ పోలీసులను ఆదేశించారని చెప్పారు. ఆ ఆదేశాలనే పోలీసులు అమలు చేస్తున్నారన్నారు.

## మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థాన వేడుకలకు చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశంసీఎం పర్యటన వివరాలఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉదయం 7:30 గంటలకు విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 9:35 గంటలకు వారణాసి చేరుకుంటారు. ఉదయం 11:15 గంటలకు శ్రీ కాశీ విశ్వనాథుని దర్శించుకుంటారు. అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 3:10 గంటలకు వారణాసి నుంచి తిరుగుపయనమై సాయంత్రం 5:15 గంటలకు అమరావతికి చేరుకుంటారు.

## ఏపీ వైపు అల్పపీడనం.. వర్ష సూచన

మొదటి పేజి తరువాయి

అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లే ముందు వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా గమనించాలని అధికారులు కోరారు.

## ప్రైవేటుకు ధీటుగా సర్కారీ బడుల తీరు

మొదటి పేజి తరువాయి

ఆపండి. ధైర్యం తెచ్చుకొని నిటారుగా నిల్చోండి. యూపీఐ ట్యాక్స్‌ను వెనక్కి తీసుకోండి" అని రాహుల్ విమర్శించారుఇక, నోటా (చీూూా)కు మోదీ కొత్త అర్థం చెప్పారని కాంగ్రెస్ విమర్శించింది. చీూూా- చీఱతీవఅతీఘం ాఅస్త్రశీఱఅస్త్ర ంతీబఎజూ ాజూాజూాఘంవఎవత్ అని పేర్కొంది. ఈ దేశ వ్యతిరేక నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, మునుపటిలానే యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు లేకుండా చూడాలని డిమాండ్ చేసింది.

## విధులకు వెళ్లకుండా రూ.70
## వేల జీతం.. వివాదంలో ఎమ్మెల్యే మేనకోడలు



: కర్ణాటకలోని బాగల్‌కోట్‌లో ఓ వైద్యురాలిపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఎమ్మెల్యే ఉమేశ్ మెటీ మేనకోడలైన డా.అంకిత యారగల్ నమ్మ క్లినిక్‌లో వైద్యాధికారిగా పనిచేస్తూ.. విధులకు హాజరుకాకుండానే నెలకు రూ.70 వేలకు పైగా జీతం తీసుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. అదే సమయంలో ఓ ప్రైవేటు వైద్య కళాశాలలో ఆమె పీజీ చదువుతున్నట్లు గుర్తించి నోటీసులు జారీ చేశారు. మార్చి 3 నుంచి ఇప్పటివరకు క్లినిక్‌కు ఆమె హాజరుకాలేదని అధికారులు పేర్కొన్నారు. దీంతో వైద్యురాలు లేకుండానే క్లినిక్ ఎలా నడిపించారనే అంశం చర్చనీయాంశంగా మారిందిఈ వ్యవహారంపై జిల్లా పంచాయతీ సీఈవో గజానన్ బాలే విచారణకు ఆదేశించారు. తొలుత జరిగిన విచారణకు అంకిత హాజరుకాకపోవడంతో.. సెప్టెంబరు 18న జరిగే విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఆరోపణలు రుజువైతే క్రమశిక్షణ చర్యలతో పాటు కర్ణాటక మెడికల్ కౌన్సిల్(ఖవీజ), జాతీయ వైద్య కమిషన్(చీవీజ)కు ఈ విషయాన్ని తెలపనున్నట్లు అధికారులు చెప్పారు. విధులకు హాజరుకాని కాలంలో చెల్లించిన జీతాన్ని కూడా తిరిగి వసూలు చేసే అవకాశం ఉందన్నారు. కాగా, ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే ఉమేశ్ మెటీ, అంకిత ఇప్పటివరకు స్పందించలేదు.

# మక్కాలో హై అలర్ట్

సౌదీఅరేబియా : మక్కాపై దాడికి హూతీలే కారణమని సౌదీ ఆరోపించింది. సౌదీ ఆరోపణలను హూతీలు తీవ్రంగా ఖండించారు. పశ్చిమాసియాలో యుద్ధం విస్తరిస్తున్న నేపథ్యంలో సౌదీ అరేబియా నేతృత్వంలోని సైనిక కూటమి ప్రతినిధి బుధవారం తెలిపిన వివరాల ప్రకారం... మక్కా పవిత్ర నగరంపై ఉన్న నిషేధిత గగనతలంలోకి ప్రవేశించకముందే, ఆ నగరానికి దక్షిణాన హూతీల డ్రోన్‌ను సౌదీ అరేబియా వైమానిక రక్షణ వ్యవస్థ ధ్వంసం చేసింది. ఇస్లాం అత్యంత పవిత్ర నగరంపై దాడికి ప్రయత్నించారని ఇరాన్ మద్దతుగల యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులపై సౌదీ అరేబియాఆరోపించింది. దీంతో ఆ ప్రాంతంలోని దేశాలు దీనిని ఖండించినప్పటికీ, సైనిక మద్దతు మాత్రం కనబడలేదు. అమెరికాకు కీలక మిత్రదేశమైన ఆ రాజ్యం ఇరాన్ యుద్ధంలో కొత్త ముందడుగు వేస్తూ మక్కాను రెడ్ లైన్ గా ప్రకటించింది. సౌదీల ప్రాంతీయ శత్రువైన టెహ్రాన్ మద్దతు ఉన్న తిరుగుబాటుదారుల నుండి ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతిదారు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నందున ఆ రాజ్యానికి తన ముడి చమురు కోసం ఒక సురక్షితమైన మార్గంతో పాటు సైనిక మద్దతు కూడా అవసరమని తెలిపింది. యెమెన్ కేంద్రంగా పనిచేస్తున్న హౌతీలు సౌదీ అరేబియాలోని మౌలిక సదుపాయాలపై, అలాగే ఎర్ర సముద్రంలో దాని నౌకా రవాణాపై దాడులు చేస్తుండటంతో, ఒక కీలకమైన సౌదీ పైప్‌లైన్‌ను వారాలుగా మూసివేశారు. ఇరాన్ ఇప్పటికీ హోర్ముజ్ జలసంధిలో నౌకలను లక్ష్యంగా చేసుకుంటోంది. చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకు పైగానే ఉన్నాయి. యెమెన్ సరిహద్దు నుండి సుమారు 1,100 కిలోమీటర్ల దూరంలో ఉన్న మక్కా వైపు డ్రోన్లను ప్రయోగించినట్లు వచ్చిన ఆరోపణలను హూతీలు ఖండించారు. ప్రవక్త ముహమ్మద్ జన్మస్థలం మీదున్న గగనతలంలోకి ప్రవేశించకముందే డ్రోన్‌ను అడ్డుకుని ధ్వంసం చేశామని సౌదీ అధికారులు(ూఖబఎఅ శీటటఱఎఱఖశ్రీం) తెలిపారు. వారాంతంలో న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ (దీ=×జూ) శిఖరాగ్ర సమావేశంలో, మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంఘర్షణను ముగించేందుకు బీజింగ్ సహాయం అందిస్తుందని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మరోసారి ప్రకటించారు.

# ప్రైవేటుకు ధీటుగా సర్కారీ బడుల తీరు

మొదటి పేజి తరువాయి

ల్యాబ్‌లను సిద్ధం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆర్ట్, మ్యూజిక్, డ్యాన్స్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేయడం విశేషం.చదువుతో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తూ పాఠశాలలో ఎకరం విస్తీర్ణంలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సింథటిక్ కోర్టును, అవుట్‌డోర్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అనంతరం మూలపేట 39వ డివిజన్‌లో రూ.13.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించిన దేవిరెడ్డి శారద (డీఎస్ఆర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను కూడా లోకేశ్ ప్రారంభించారు.ఫలితాలపై దృష్టి పెట్టండి: మంత్రి లోకేశ్పాఠశాలల ప్రారంభోత్సవం అనంతరం, ఆర్.ఎస్.ఆర్. పాఠశాల పనితీరుపై ప్రధానోపాధ్యాయుడు, ఇతర అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. కేవలం భవనాలు నిర్మిస్తే సరిపోదని, విద్యా ప్రమాణాలు, ఫలితాలు కూడా మెరుగుపడాలని స్పష్టం చేశారు. గతేడాది పదో తరగతిలో కేవలం 60.19 శాతం



ఉత్తీర్ణత మాత్రమే నమోదవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థుల హాజరు, ఎన్‌రోల్‌మెంట్ ఎందుకు తగ్గుతున్నాయని ఆరా తీశారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# ఆసుపత్రుల్లో ధరలపై తుకారాం ముండే పోస్ట్ వైరల్

: ఆహార భద్రత విషయంలో కఠిన నిబంధనలు అమలు చేస్తూ ఇటీవల వార్తల్లో నిలిచారు మహారాష్ట్ర ఎఫ్‌డీఏ చీఫ్ తుకారాం ముండే. తాజాగా ఆసుపత్రుల్లో ఔషధాలు, ఇతర ఉత్పత్తుల ధరల్లో భారీ వ్యత్యాసాలపై ఆయన చేసిన పోస్ట్ నెట్టింట చర్చనీయాంశమైంది. చికిత్స సమయంలో రోగులకు అందించే కొన్ని ఔషధాల తయారీ ఖర్చులు నామమాత్రంగా ఉంటున్నప్పటికీ.. వాటిని చాలా రెట్లు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని ఆయన వెల్లడించారు. దీని వల్ల సామాన్య పౌరులపై అధిక భారం పడుతోందని పేర్కొన్నారుమహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలోని స్టేట్ ప్రైస్ మానిటరింగ్ రిసోర్స్ యూనిట్ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఔషధాల ధరలపై సర్వే నిర్వహించింది. ఇందులో బయటపడిన కొన్ని వాస్తవాలను తుకారాం ముండే తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. "ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో రోగికి కొన్ని ఔషధాలు అందిస్తారు. వాటి తయారీ ధర ఎంత ఉంటుందో మనకు కనీస అవగాహన కూడా ఉండదు. ప్యాకెట్‌పై రేటు మాత్రమే కన్పిస్తుంది. అది అసలైందో.. మార్చిన ధరో తెలియదు. ఈ సమాచార లోపమే.. అసలైన ప్రజా ఆరోగ్య సమస్యగా మారుతోంది. ఇటీవల నిర్వహించిన సర్వేలో.. ఒక ఐవీ ఇన్ఫ్యూషన్ సెట్ తయారీ ధర రూ.11.05 అని తెలిసింది. కానీ, ప్యాకెట్‌పై ఎంఆర్‌పీ మాత్రం రూ.325 అని ఉంది. అంటే 2841శాతం అధిక ధరకు విక్రయిస్తున్నారు. ఇక, సిరంజీ తయారీ ధర రూ.6.75 అయితే.. రూ.57.20కి అమ్ముతున్నారు. మూత్రం పైపు అసలు ధర రూ.29.41 ఉంటే.. ఎంఆర్‌పీ రూ.310గా ఉంటోంది" అని తుకారాం వెల్లడించారు"ఇవి ఎంపిక చేసుకుని కొనుగోలు చేసే వస్తువులు కాదు. చికిత్స సమయంలో వీటి ధరలను ఎవరూ ప్రశ్నించరు. సాధారణంగా ఎంఆర్‌పీని తయారీదారులు, డిస్ట్రిబ్యూటర్లే నిర్ణయిస్తారు. వారు సామాన్యులకు అందుబాటులో ఉండరు కదా..! అంతిమంగా ప్రజలే ఈ అధిక



ఖర్చులు భరించాల్సి వస్తోంది" అని తుకారం రాసుకొచ్చారు. ఈ ధరలు చాలా అహేతుకంగా, అన్యాయంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.స్టార్ హీరోలకు నోటీసులతో పాటు పలు ప్రముఖ ఫుడ్ అవుట్‌లెట్లను సీజ్ చేయడంతో తుకారం ముండే పేరు ఇటీవల దేశవ్యాప్తంగా మార్మోగింది. ఆయన ఆధ్వర్యంలోని ఎఫ్‌డీఏ తాజాగా ఓ ప్రముఖ కేఫ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేసింది. అపరిశుభ్రత, ఆహార పదార్థాల్లో నాణ్యత లేని కారణంగా మొండేగర్ కేఫ్ లైసెన్స్‌ను నిలిపివేసింది.

# అమెరికా ఒత్తిడికి కేంద్రం లొంగిపోయింది: ఖర్గే



అమెరికా ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం లొంగిపోయిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో విమర్శించారు. భారతీయ వస్తువులపై 100 శాతం టారిఫ్ విధించాలనుకుంటున్న అమెరికా ఒత్తిడిని అడ్డుకోవడంలో దేశ విదేశాంగ, వాణిజ్య విధానాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా 100 శాతం సుంకాల విధానం అమల్లోకి వస్తే, భారత్‌కు తీవ్రంగా నష్టం తప్పదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఔషధాలు, వస్త్రాలు, ఇంజినీరింగ్ గూడ్స్, రసాయనాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, నగలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై ఆ సుంకాల ప్రభావం తీవ్రంగా పడవచ్చన్నారు. మొదట 25%, తర్వాత 50%, ఇప్పుడు 100% సుంకాల హెచ్చరిక వచ్చిందన్నారు.మన రైతుల ప్రయోజనాలు తాకట్టు పెట్టారుదేశ వ్యవసాయ రంగంలో అమెరికాను ఆహ్వానించే ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్‌కు మోదీ ప్రభుత్వం ఒప్పుకుందని, దీంతో మన దేశ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. మన దేశ వ్యవసాయ రంగంలో అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఆధిపత్యం చెలాయించే పరిస్థితి తెచ్చారన్నారు. ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.48 లక్షల కోట్లు) విలువైన అమెరికా వస్తువులు కొనాల్సిన పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. ఇక యూపీఐ చెల్లింపులపై చార్జీలు వసూలు చేయాలన్న నిర్ణయం కూడా ప్రభుత్వ లొంగుబాటుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సుంకాలు, వాణిజ్యం, హెచ్1బీ వీసాలు, డిజిటల్ చెల్లింపుల్లో అమెరికా ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోందని ఖర్గే వ్యాఖ్యానించారు. 'టారిఫ్‌లు, వాణిజ్యం, హెచ్1బీ ఇమిగ్రేష్, వీసాలు, డిజిటల్ పేమెంట్లు ఇలా అన్ని విషయాల్లో భారత్‌పై అమెరికా ఒత్తిడి బాగా పెరిగింది. దేశాన్ని అబ్ కీ బార్ ట్రంప్ సర్కారు నియంత్రిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేతగానితనం వల్ల 140 కోట్ల మంది భారతీయులు బాధపడాల్సి వస్తోంది. హౌడీ మోదీజీ..! మీరు ఇలా లొంగిపోతూనే ఉండండి' అని ఖర్గే విమర్శించారు.

## అడ్వాన్స్ టిప్ విధానం నిలిపివేయండి..
## క్యాబ్ అగ్రిగేటర్లను ఆదేశించిన కేంద్రం



: క్యాబ్ బుక్ చేసుకునే ముందే డ్రైవర్‌కు టిప్ చెల్లించే విధానాన్ని నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం అగ్రిగేటర్లను ఆదేశించింది. ఈ విధానం వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తోందని.. ఇదో అన్యాయ వ్యాపార పద్ధతి అని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే (చీఱసస్త్రఱ ఖష్ట్రఘతీవ) తెలిపారు. రైడ్ పూర్తయిన తర్వాత టిప్ ఇవ్వడం వినియోగదారుడి ఇష్టంపై ఆధారపడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ముందుగా టిప్ ఇవ్వకపోతే రైడ్‌ను యాక్సెప్ట్ చేయరు అనే భావన ప్రయాణికులకు కలిగించొద్దని చెప్పారు. ఈ అంశంపై జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్(జజూూా)కు అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ర్యాపిడో(=ఖజూఱసశీ)పై సీసీపీఏ చర్యలు తీసుకుంది. రూ.10 లక్షల జరిమానా విధించింది. రైడ్ బుకింగ్ సమయంలో అదనంగా రూ.10, రూ.20, రూ.30 యాడ్ చేయాలని యాప్ సూచిస్తున్నట్లు గుర్తించింది. ఎక్కువ మొత్తం చెల్లిస్తే రైడ్ లభించే అవకాశం పెరుగుతుందని సందేశాలు ఇస్తున్నట్లు పేర్కొంది. రైడ్ బుకింగ్ సమయంలోనే దూరం, సమయం, ట్రాఫిక్, టోల్ వంటి వివిధ అంశాల ఆధారంగా ఛార్జీ నిర్ణయిస్తారని సీసీపీఏ తెలిపింది. ఆ తర్వాత అదే రైడ్‌కు అదనంగా చెల్లించాలని కోరడం సమర్థనీయం కాదని పేర్కొంది. ఈ విషయమై ఉబర్, ఓలాపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని నిధి ఖరే తెలిపారు.

## యూఎస్ ఫెడ్ మీటింగ్ వేళ..
## లాభాల్లో ముగిసిన సూచీలు



: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమావేశ ఫలితాలకు ముందు చమురు ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం.. మార్కెట్‌కు కలిసొచ్చింది. ముఖ్యంగా ఎఫ్ఎంసీజీ, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు రాణించడంతో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది.సెన్సెక్స్ ఉదయం 74,249.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,003.82) లాభాల్లో ప్రారంభమైంది. రోజులో చాలా వరకు లాభాల్లో కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 74,505.86 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 332.63 పాయింట్ల లాభంతో 74,336.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 99 పాయింట్లు పెరిగి 23,217.60 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.95గా ఉంది.సెన్సెక్స్ 30లో ఐటీసీ, ఎస్‌బీఐ, యాక్సిస్‌బ్యాంక్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, బజాజ్‌ఫిన్‌సర్వ్, ఎన్‌టీపీసీ, ఎల్‌అండ్‌టీ షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 107.73 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్స్ ధర 4,342.99 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## విశాఖ సెంట్రల్ పార్క్ వద్ద కరెన్సీ నోట్ల కలకలం



విశాఖపట్నం: నగరంలోని సెంట్రల్ పార్క్ వద్ద కరెన్సీ నోట్లు కుప్పగా పడి ఉండటం కలకలం రేపింది. పార్క్ ఎదురుగా పెద్ద మొత్తంలో చినిగిపోయిన కరెన్సీ నోట్లు కుప్పగా పడి ఉండటాన్ని వాకర్స్ గుర్తించారు. ?500, ?100, ?50, ?20, ?10 నోట్లతో పాటు కొన్ని పత్రాలు ఉన్నాయి. ఒకే చోట ఇంత మొత్తంలో చినిగిన నోట్లు ఎవరు పడేశారు? అన్నది ఆసక్తికరంగా మారింది. వాకర్స్ సమాచారం ఇవ్వడంతో.. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కరెన్సీ నోట్లను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి.. కేజీహెచ్ ప్రాంతంలోని తాడివీధికి చెందిన ఆదిమూలం సూర్యారావు ఈ నోట్లను పడేసినట్టు పోలీసులు గుర్తించారు. దుకాణాలకు కిరాణా సరకులు సరఫరా చేసే సూర్యారావు ఇంట్లో ఓ అట్ట పెట్టెలో డబ్బులు, ఎల్ఐసీ రశీదులు దాచి పెట్టారు. వాటికి చెదలు పట్టడంతో పనికిరావని భావించి పార్క్ వద్ద పడేసినట్టు పోలీసులు గుర్తించారు. సీఐ అప్పలనాయుడు.. కరెన్సీ నోట్లతో పాటు ఎల్ఐసీ రశీదులు, పాన్ కార్డును సూర్యారావుకు అందజేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం ,సెప్టెంబర్,17, 2026

www.trinetnews.com

## ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి...

## సింగపూర్ కంపెనీలకు తెలంగాణలో విస్తృత అవకాశాలు -మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో పెట్టుబడులు పెట్టేలా సింగపూర్ కంపెనీలను ప్రోత్సహించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని కోరారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్‌కు ఉన్న సాంకేతిక, పారిశ్రామిక అనుభవాన్ని తెలంగాణతో అనుసంధానించి.. రాష్ట్రంలో ఫ్యాబ్ పరిశ్రమలతో పాటు అనుబంధ పరిశ్రమలు, సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేసేలా సింగపూర్ కంపెనీల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ అండ్ ట్రేడ్ శాశ్వత కార్యదర్శి ఆగస్టిన్ లీ నేతృత్వంలోని ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం బుధవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ హబ్'గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. హై వాల్యూ ఇండస్ట్రీస్, ఆర్ అండ్ డీ, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు

ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. ఐటీ/ఐటీఈఎస్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్



మ్యానుఫ్యాక్చరింగ్, లైఫ్‌సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, గ్రీన్ టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీ, లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్ అండ్ డీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ కంపెనీలకు విస్తృత అవకాశాలున్నాయన్నాయని పేర్కొన్నారు. ఆ మేరకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, అవకాశాలపై అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026'లో సింగపూర్ ప్రభుత్వం, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొనేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీజీఐఐసీ ఎండీ శశాంక, సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డా.ఫ్రాన్సిస్ చోంగ్, ఇండియా డైరెక్టరేట్ డైరెక్టర్ జీన్ యీ, సౌత్ ఏషియా ఎంటర్ ప్రైజ్ డైరెక్టర్ ఆడ్రీ టూన్ తదితరులు పాల్గొన్నారు.

## సభలో చర్చ జరుగుతుందనే ప్రధాన ప్రతిపక్షం కుట్ర–సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**

కొంతమందిని చరిత్ర ఎప్పుడూ క్షమించదని, గతంలో జరిగిన తప్పులపై సభలో చర్చ జరుగుతుందనే ప్రధాన ప్రతిపక్షం కుట్ర చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. బుధవారం శాసనసభలో 22 ఏ పై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన అంశాలు చర్చకు రావొద్దని, ఫీజు రీయింబర్స్ మెంట్, కరువుపై, కొంతమంది చేసిన క్షుద్ర పూజలు చర్చలకు వస్తాయని, సభ మొదటి రోజే కుట్ర పూరితంగా వ్యవహరించారని సీఎం విమర్శించారు. ప్రభుత్వానికి ప్రతీ ఆడబిడ్డ సమానమే అని...ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడాలనేదే మా ప్రభుత్వ సంకల్పం అన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని సీఎం వివరించారు.

సభాపతిని గౌరవించడం సభ్యుల సంప్రదాయం అని , సభలో ప్రతీ సభ్యుడి హక్కులను కాపాడేది సభాపతి అని సీఎం అన్నారు. గత ప్రభుత్వమే సభ నిర్వహణపై కొన్ని నిబంధనలు రూపొందించిందిని, ఆ నిబంధనల మేరకే సభాపతి ఆదేశాలు ఇచ్చారని సీఎం తెలిపారు. సభాపతి ఇచ్చిన ఆదేశాలను గేట్ 3 వద్ద పోలీసులు అమలు చేశారని సీఎం స్పష్టం చేశారు. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ నల్ల టీషర్టు వేసుకుని వెళ్లారని ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారని... నినాదాలతో కూడిన



టీషర్టులతో లోపలకి రాకూడదని లోక్ సభ స్పీకర్ ఆదేశాలిస్తే వారు పాటించేవారని...

కానీ లోక సభ స్పీకర్ పార్లమెంటులో అలాంటి నిబంధనలు విధించలేదన్నారు. శాసనసభలో ఎలాంటి నిబంధనలు ఉండాలో గత ప్రభుత్వమే రూపొందించిందని సీఎం వివరించారు. పోలీసులపై దూషించి, అర్ధ నగ్న ప్రదర్శన చేసి, సభాపతిని కూడా దూషించారని..

దీనిపై సభాపతికి క్షమాపణ చెప్పి సమస్యలపై చర్చ చేస్తారని భావించి వారిని సభలోకి అనుమతించారని సీఎం చెప్పారు. కానీ విచక్షణ కోల్పోయి వ్యవహరించడం వల్లే వారిని మీరు సస్పెండ్ చేశారన్నారు.

వారు సభకు రాలేదని ప్రజా సమస్యలపై చర్చించే భాధ్యతను విస్మరించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బాలికలకు ఉచిత వైద్య శిబిరం









**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16.**

జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో బాలికల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

ఫలక్ నుమా, ఖాద్రి చమన్ లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఉన్న రెయిన్ బో ఫౌండేషన్ ఇండియా, బాలికల హోమ్ లో జరిగిన వైద్య శిబిరాన్ని

జనహిత సేవా ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ ఎస్. నర్సింహమూర్తి ముఖ్య అతిథిగా హాజరై శిబిరం ప్రారంభించారు.బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు.

కిమ్స్ ఆస్పత్రి డాక్టర్ లు 250 మందికి బాలికలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్ ఒంటినొప్పులు ఉన్నవారికి ఎక్సర్ సైజ్ లను చూపించారు.



రెయిన్ బో హోమ్ ప్రతినిధులు సుజాత, సాజిదా, సావిత్రి, సంధ్య, పుష్ప, జ్యోతి, జనహిత క్యాంపు కో ఆర్డినేటర్ బి. నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## రాంగోపాల్ పేట డివిజన్ కు చెందిన. కాంగ్రెస్ నాయకులు త్రికాల మనోజ్ ను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు.

**హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 16:**

మనోజ్ తండ్రి పాండరి ఇటీవల మరణించగా, బుధవారం బేగంపేట ప్యాలెస్ లో కుటుంబ సభ్యులు దశదిన కర్మను నిర్వహించారు. ఈ దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై పాండరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మనోజ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో బేగంపేట డివిజన్ కు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టి. శ్రీహరి, శేఖర్, ఆరీఫ్, అడ్డు తదితరులు ఉన్నారు.



## భారత్-రష్యా రక్షణ సహకార బలోపేతానికి ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ రష్యా పర్యటన

## ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం, సైనిక సంబంధాల మరింత బలోపేతమే లక్ష్యం

**ఢిల్లీ, సెప్టెంబర్ 16, 2026:**

భారత సైన్యాధిపతి (చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్--జూయూ) జనరల్ ధీరజ్ సేథ్ సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు రష్యాలో అధికారికంగా పర్యటిస్తున్నారు.

భారత్-రష్యా దేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న రక్షణ భాగస్వామ్యాన్ని, సైనిక దళాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యం.

పర్యటనలో భాగంగా జనరల్ ధీరజ్ సేథ్‌కు రష్యాలో సాంప్రదాయ గార్డ్ ఆఫ్ ఆనర్ అందించనున్నారు. మాస్కోలోని 'టూమ్ ఆఫ్ ది అన్‌నోన్ సోల్జర్' వద్ద అమర సైనికులకు ఆయన నివాళులర్పించనున్నారు. అనంతరం రష్యన్ ల్యాండ్ ఫోర్సెస్ కమాండర్–ఇన్–చీఫ్ కల్నల్ జనరల్ ఆండ్రీ నికోలాయేవిచ్ మోర్డ్విచెవ్‌తో సమావేశమైపరస్పరప్రయోజనాలకుసంబంధించి న అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా



వృత్తిపరమైన సైనిక సహకారం, శిక్షణ తదితర అంశాలపై ఇరువురు చర్చలు జరపనున్నారు.

మాస్కోలోని నేషనల్ డిఫెన్స్ కంట్రోల్ సెంటర్‌ను కూడా భారత సైన్యాధిపతి సందర్శించనున్నారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన పలువురు సీనియర్ అధికారులతో ఆయన సమావేశం కానున్నారు. రక్షణ పరిశ్రమ, రక్షణ సామగ్రి కొనుగోళ్ల వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న రష్యా ఉపరక్షణ మంత్రి వాసిలీ సెర్గేయేవిచ్ ఓస్మకోవ్‌తో కూడా ఆయన చర్చలు జరపనున్నారు.

ఈ సమావేశాల ద్వారా ఆధునిక సైనిక పరిణామాలపై అభిప్రాయాలను పరస్పరం పంచుకోవడంతో పాటు, భారత్–రష్యా మధ్య రక్షణ సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు.

పర్యటనలో భాగంగా జనరల్ ధీరజ్ సేథ్ సెయింట్‌పీటర్స్‌బర్గ్‌నుకూడాసందర్శించనున్నారు. అక్కడి మిఖైలోవ్‌స్కాయా మిలిటరీ ఆర్టిలరీ అకాడమీని సందర్శించి, అకాడమీ నాయకత్వం, అధ్యాపకులతో ఆయన సమావేశం కానున్నారు.

నిరంతర సైనిక దౌత్యం, ఇరు దేశాల సైన్యాల మధ్య ప్రత్యక్ష సంబంధాలకు భారత్, రష్యా ఇస్తున్న ప్రాధాన్యతను ఈ పర్యటన ప్రతిబింబిస్తోంది. ఈ సమావేశాలు భారత్–రష్యా మధ్య సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు,దీర్ఘకాలిక రక్షణ సంబంధాలను మరింత దృఢపరుస్తాయని భావిస్తున్నారు.

## భారత్-రష్యా రక్షణ సహకార బలోపేతానికి ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ రష్యా పర్యటన

## ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం, సైనిక సంబంధాల మరింత బలోపేతమే లక్ష్యం

**ఢిల్లీ, సెప్టెంబర్ 16, 2026:**

భారత సైన్యాధిపతి (చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్--COAS) జనరల్ ధీరజ్ సేథ్ సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు రష్యాలో అధికారికంగా పర్యటిస్తున్నారు.

భారత్–రష్యా దేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న రక్షణ భాగస్వామ్యాన్ని, సైనిక దళాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యం.

పర్యటనలో భాగంగా జనరల్ ధీరజ్ సేథ్‌కు రష్యాలో సాంప్రదాయ గార్డ్ ఆఫ్ ఆనర్ అందించనున్నారు. మాస్కోలోని 'టూమ్ ఆఫ్ ది అన్‌నోన్ సోల్జర్' వద్ద అమర సైనికులకు ఆయన నివాళులర్పించనున్నారు. అనంతరం రష్యన్ ల్యాండ్ ఫోర్సెస్ కమాండర్–ఇన్–చీఫ్ కల్నల్ జనరల్ ఆండ్రీ నికోలాయేవిచ్ మోర్డ్విచెవ్‌తో సమావేశమై పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా వృత్తిపరమైన సైనిక సహకారం, శిక్షణ తదితర అంశాలపై ఇరువురు చర్చలు జరపనున్నారు.

మాస్కోలోని నేషనల్ డిఫెన్స్ కంట్రోల్ సెంటర్‌ను కూడా భారత సైన్యాధిపతి సందర్శించనున్నారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన పలువురు సీనియర్ అధికారులతో ఆయన సమావేశం కానున్నారు. రక్షణ పరిశ్రమ, రక్షణ సామగ్రి కొనుగోళ్ల వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న రష్యా ఉప రక్షణ మంత్రి వాసిలీ సెర్గేయేవిచ్ ఓస్మకోవ్‌తో కూడా ఆయన చర్చలు జరపనున్నారు.

ఈ సమావేశాల ద్వారా ఆధునిక సైనిక పరిణామాలపై అభిప్రాయాలను పరస్పరం పంచుకోవడంతో పాటు, భారత్–రష్యా మధ్య రక్షణ సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు.

పర్యటనలో భాగంగా జనరల్ ధీరజ్ సేథ్ సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను కూడా సందర్శించనున్నారు. అక్కడి మిఖైలోవ్‌స్కాయా మిలిటరీ ఆర్టిలరీ అకాడమీని సందర్శించి, అకాడమీ నాయకత్వం, అధ్యాపకులతో ఆయన సమావేశం కానున్నారు.

నిరంతర సైనిక దౌత్యం, ఇరు దేశాల సైన్యాల మధ్య ప్రత్యక్ష సంబంధాలకు భారత్, రష్యా ఇస్తున్న ప్రాధాన్యతను ఈ పర్యటన ప్రతిబింబిస్తోంది. ఈ సమావేశాలు భారత్–రష్యా మధ్య సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, దీర్ఘకాలిక రక్షణ సంబంధాలను మరింత దృఢపరుస్తాయని భావిస్తున్నారు.

## విద్యుత్ ఉత్పత్తితోపాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి పెట్టాలి

## ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**

ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రం అని, విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి పెట్టాలని, ఉత్పత్తి చేసే విద్యుత్ కంటే అవసరం లేకుండా పొదుపు చేసే విద్యుత్ యూనిటే చౌకైనదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవాటెల్ హోటల్‌లో జరిగిన సీఐఐ- ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ,

ఇంధన సామర్థ్యాన్ని కేవలం పర్యావరణ బాధ్యతగాచూడొద్దని,సామర్థ్యంఆర్థికపోటీతత్వాన్ని పెంచే వ్యూహం ఉండాలని డిప్యూటీ సీఎం అన్నారు.

మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థలతో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని, స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌తో విద్యుత్ వృథాను అరికట్టాలన్నారు. ప్రతి మెగావాట్ విద్యుత్ డిమాండ్ తగ్గితే విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుందన్నారు. పరిశ్రమలు, తయారీ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మరింత విద్యుత్




అవసరం అన్నారు. తక్కువ పీక్ డిమాండ్‌తో విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్‌పై ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఇంధన పొదుపుతో దేశానికి మరింత ఇంధన భద్రత అని డిప్యూటీ సీఎం అన్నారు.ఒక పరిశ్రమలో విజయవంతమైన సాంకేతికతను వందలాది పరిశ్రమలకు విస్తరించాలని, భారత్‌లో మంచి పైలట్ ప్రాజెక్టులకు కొరత లేదు. విజయవంతమైన ప్రయోగాలను వేగంగా విస్తరించడమే సవాల్

పునరుత్పాదకఇంధనం,విద్యుదీకరణ, డిజిటలైజేషన్‌తోఇంధనసామర్థ్యాన్ని పెంచాలన్నారు.ఏఐతో విద్యుత్ వృథాను గుర్తించి వినియోగాన్ని మరింత సమర్థవంతం చేయాలని సూచించారు. భవిష్యత్తులో కర్మాగారాలు కేవలం విద్యుత్ వినియోగదారులు కాకుండా విద్యుత్ వ్యవస్థలోచురుకైన భాగస్వాములు కావాలన్నారు. ఇంధన సామర్థ్యాన్ని ఏడాదికి ఒకసారి చేసే ఆడిట్‌గా కాకుండా నిరంతర నిర్వహణ ప్రక్రియగా మార్చాలన్నారు.విజయవంతమైన ఇంధన సామర్థ్య విధానాలను ఇతర సంస్థలతో పంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, టెక్నాలజీ సంస్థలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థలు కలిసి పనిచేయాలని డిప్యూటీ సీఎం అన్నారు.

వాణిజ్యపరంగా విజయవంతమైన సాంకేతికతలు కొన్ని పెద్ద సంస్థలకే పరిమితం కాకూడదన్నారు. స్థిరమైన అభివృద్ధికి ఇంధన సామర్థ్యమే అత్యంత ఆచరణాత్మక మార్గంఅని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం అని డిప్యూటీ సీఎం అన్నారు. ఆర్థికాభివృద్ధికి అనుగుణంగా అన్ని రంగాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నాం వివరించారు.

తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమలు, పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలి

ఈ ఏడాది డిసెంబర్‌లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని రైజింగ్'లో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధం

## వెల్లడించిన సింగపూర్ ప్రతినిధులు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**

తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ ప్రతినిధులు వెల్లడించారు. బుధవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్య–పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధనవాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా

మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్స్ సిటీ అభివృద్ధి అంశాలను సింగపూర్ ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా వివరించారు. తొలిదశలో మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టనున్నట్లు సింగపూర్ ప్రతినిధులకు సీఎం వివరించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు, నైట్ ఎకానమీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సీఎం పేర్కొన్నారు.

హైదరాబాద్ ను పర్యాటకంగానే కాకుండా నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దుతున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటికే హార్వార్డ్, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తమ ఆఫ్ షోర్ క్యాంపస్ ను



హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించినట్లు సీఎం వెల్లడించారు. భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతోపాటు, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని

సింగపూర్ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అన్నిరకాలుగా ప్రభుత్వం సహకరిస్తుందన్న సీఎం ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులను ఫ్యూచర్ సిటీలో డిసెంబరులో నిర్వహించే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, కాన్సుల్–జనరల్ విలియం చిక్, ఇతర సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు





హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:. బుధవారం అమీర్ పేట డివిజన్ లోని ఐఖ రోడ్డులో గల ఆశ్రయ్ కాలనీలో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2014 లో తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాతే సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ పైప్ లైన్ పనుల అభివృద్ధి, నూతన లైన్ ల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు కోట్లాది రూపాయల వ్యయంతో చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలను కూడా తాను వచ్చిన తర్వాత పరిష్కారం అయ్యాయని వివరించారు. తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి లో సనత్ నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. రెసిడెన్షియల్ ఏరియాలో కమర్షియల్ కార్యకలాపాలతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఈ విషయమై పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, టౌన్ ప్లానింగ్ ҄ాజూ రమేష్, +ఎవీజ ҄ాజు జమీర్, వాటర్ వర్క్స్ ҄ాజు మౌనిక, ఎలెక్ట్రికల్ ҄ాజు మౌనిక, శానిటేషన్ ఐజు వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రదీప్ గౌడ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, గుడిగే శ్రీనివాస్ యాదవ్, సుమిత్ సింగ్, గోపిలాల్ చౌహన్, గులాబ్ సింగ్, ఉత్తమ్ సింగ్, హరిసింగ్ తదితరులు ఉన్నారు.

## హిందూ సాంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగలలో వినాయక చవితి ఒకటి అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.





హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 16: గణేష్ నవరాత్రులలో భాగంగా మంగళవారం రాత్రి రాంగోపాల్ పేట డివిజన్ లోని ఓల్డ్ బోయిగూడలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాధుడిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పని చేపట్టిన ఎలాంటి ఆటంకాలు కలగవద్దని వినాయకుడికి మొదటి పూజ నిర్వహించడం హిందూ సాంప్రదాయం అని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు భజనలు, పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం ఉంటుందని చెప్పారు. శాంతియుత వాతావరణం లో పండుగను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు అరుణ్ భట్, మనోజ్, సూరి, అస్లాం, రవి, ప్రకాష్, శ్రవణ్, సునీల్, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

**మోండా డివిజన్...**

గణేష్ నవరాత్రుల సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం రాత్రి మోండా డివిజన్ లో గణేష్ మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. ముందుగా గ్యాస్ మండి ఆదయ్య నగర్ లో ప్రతిష్టించిన గణ నాధుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, రాములు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

**రకారా బస్తీలో...**

రకారా బస్తీలో అశోక్ వ్యాయామశాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణ నాధుడిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం రాత్రి దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు.

కార్యక్రమంలో నిర్వాహకులు రవి, చంద్రకాంత్, ప్రేమ్ సాగర్, మల్లిఖార్జున్, బి ఆర్ ఎస్ నాయకులు కొండాపురం మహేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## ముషీరాబాద్ ఎంఆర్వో కార్యాలయంలో బౌధనగర్ డివిజన్ తరుపున వినతి పత్రం





హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 16: తెలంగాణ చరిత్రలో మరువలేని మహోన్నతమైన రోజు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాలు, జమీందారీ--జాగీర్దారీ దోపిడీ నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారతదేశంలో విలీనమైన చారిత్రక సందర్భానికి ఈ రోజు ప్రతీక. ఈ విమోచన కోసం అనేకమంది రైతులు, మహిళలు, యువకులు, సామాన్య ప్రజలు పోరాడి ప్రాణత్యాగాలు చేశారు. భారత ఐక్యత కోసం ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన రాజకీయ సంకల్పం, భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ పోలో ఈ చారిత్రక పరిణామంలో కీలక పాత్ర పోషించాయి.

ఈ చరిత్రను భావితరాలకు అందించడం కేవలం రాజకీయ అంశం కాదు --- తెలంగాణ చరిత్రను పరిరక్షించడం, అమరవీరుల త్యాగాన్ని గౌరవించడం, జాతీయ సమైక్యతను బలోపేతం చేయడం.

ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ తరఫున "తెలంగాణ సప్త సంకల్పాలు" మీ దృష్టికి తీసుకువస్తున్నాము.

మీ... పి సాయి ప్రసాద్ గౌడ్ బీజేపీ
అధ్యక్షులు బౌధనగర్ డివిజన్
సికింద్రాబాద్ అసెంబ్లీ

## తెలుగు వర్సిటీ లో సగం ధరలతో పుస్తక ప్రదర్శన



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16: నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయంలో గల 'తరతరాల తెలుగు జాతి మ్యూజియం'లో భారీ రాయితీ తో పుస్తక ప్రదర్శన ను మంగళవారం వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానందరావు ప్రారంభించారు .ఈ ప్రదర్శనను సెప్టెంబర్ 15, 2026 నుంచి అక్టోబర్ 3, 2026 వరకు అన్ని పనిదినాల్లో సందర్శించవచ్చు.ప్రదర్శనలో పుస్తక ప్రియులను ఆకట్టుకునేలా వివిధ రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. పుస్తకాలపై 50 శాతం వరకుప్రత్యేకరాయితీకల్పిస్తున్నట్లుసాహిత్యాభిమానులు, విద్యార్థులు, పుస్తక ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ రిజిస్ట్రార్ కోరుతున్నారు.

# తక్షణమే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి భూమిని స్వాధీనం చేసుకోండి..-సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16: ప్రతిపక్ష నేత కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబంపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.గుప్పించారు.

గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని.. విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 30 రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫాంహౌస్‌కు ఎస్సీలను యజమానులుగా చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు ఉందని.. ఫాంహౌస్ భూమిని తేల్చాలని కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. 30 రోజుల్లోనే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి భూమి స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామన్నారు. ఏ భూమినైతే శుద్ధి చేశారో అదే భూమికి ఎస్సీలను యజమానులను చేస్తామని ప్రకటించారు. కేసీఆర్‌కు తక్షణం నోటీసులు ఇచ్చి భూమి స్వాధీనం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సత్యం స్కాంలో ఉన్న భూముల్లోనే కేటీఆర్ ఫాంహౌస్ ఉందన్నారు. సత్యం స్కాంలో ఉన్న భూములు.. కేటీఆర్ బంధువుల పేరుతో బదిలీ అయ్యాయని చెప్పారు. సిద్ధిపేట మున్సిపాలిటీ నిధులతో హరీశ్ రావు ఫాంహౌస్‌కు రోడ్లు వేయించినట్లు తెలిపారు. ఇరిగేషన్‌కు తీసుకున్న భూమిలోనే హరీశ్ రావు ఫాంహౌస్ ఉందన్నారు. హైదరాబాద్ బాలానగర్‌లో 120 ఎకరాలను హరీశ్ రావు కుటుంబ సభ్యులు కొల్లగొట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేయడానికి కూడా బాధితులు భయపడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం, ధరణిని అడ్డుపెట్టుకుని దోపిడీ చేశారని సీఎం ఆరోపించారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి పేరు మీద ఎన్ని ఎకరాల భూములు ఉన్నాయనే వివరాలను అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు. కల్వకుంట్ల ఫ్యామిలీకి 440 ఎకరాల భూమి, కేసీఆర్ దంపతుల పేరిట 67 ఎకరాలు, కేటీఆర్ కుటుంబంలో నలుగురి పేరుతో 123 ఎకరాలు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే కేటీఆర్ పేరుపై 49.5 ఎకరాలు, శైలిమ పేరుపై 17.5 ఎకరాలు, అలేఖ్య పేరుపై 9.38 ఎకరాలు, హిమాన్షు పేరుమీద 46.3 ఎకరాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా హరీశ్ రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాలు, సంతోషరావు కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్‌రావు పేరుపై 52 ఎకరాలు, కొండల్‌రావు పేరుపై 48 ఎకరాల భూమి ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం పెద్దపీట
## ఈ ఏడాది అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు లక్ష్యం



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్. సెప్టెంబర్ 16: రాష్ట్రంలో వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంటల వైవిధ్యీకరణలో భాగంగా ఉద్యాన పంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం శాసనసభలో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

2026--27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో వివిధ పథకాల కింద అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని మంత్రి తెలిపారు. పండ్లు, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర పంటల వైపు రైతులను మళ్లించేందుకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఉద్యాన పంటల సాగు విస్తరణకు అవసరమైన మొక్కలు, ఎరువులు, మల్చింగ్, షేడ్‌నెట్, ఫామ్‌పాండ్లు, శీతల గిడ్డంగులు, శాశ్వత పందిళ్లు, బిందు, తుంపర సేద్యం వంటి సదుపాయాలను నిబంధనల ప్రకారం 40 శాతం నుంచి 90 శాతం వరకు రాయితీపై అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. 2026--27లో మొక్కలు, మల్చింగ్, షేడ్‌నెట్, కోత అనంతర నిర్వహణ సదుపాయాలు, శీతల గిడ్డంగులు, ఉద్యాన యాంత్రీకరణ, శాశ్వత పందిళ్ల కోసం రూ.150 కోట్లు, బిందు, తుంపర సేద్యం కోసం రూ.243 కోట్లు, ఆయిల్‌పామ్ అభివృద్ధికి రూ.261 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

**3.20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు...**

రాష్ట్రంలో ప్రస్తుతం 88,282 మంది రైతులు 3.20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. టీవీజూ-్రూ పథకం కింద 2021--22 నుంచి ఇప్పటివరకు 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టి తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. 2023 డిసెంబర్ నుంచి 1.37 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగును విస్తరించామని చెప్పారు. 2026--27 సంవత్సరానికి 85 వేల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 29,053 ఎకరాల్లో మొక్కలు నాటినట్లు మంత్రి వెల్లడించారు.

సాంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్‌కు ఉన్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంటల వైవిధ్యీకరణలో భాగంగా ప్రభుత్వం ఈ పంటను ప్రోత్సహిస్తోందన్నారు. రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించేందుకు మొక్కలు, డ్రిప్, మొదటి నాలుగేళ్లకు ఎరువులు, అంతర పంటల సాగు తదితరాలకు కలిపి ఎకరానికి రూ.46,250 వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. ఫామ్‌పాండ్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను కూడా రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు.

**టన్నుకు రూ.24,025 ధర...**

ఆయిల్‌పామ్ చట్టం--1993 ప్రకారం ఫ్యాక్టరీ జోన్ కేటాయించిన ప్రతి ఆయిల్‌పామ్ కంపెనీ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రతి నెలా ఆయిల్‌పామ్ గెలలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.24,025 ధర ఉందన్నారు. కనీస హామీ ధర (వీ+ూ) ప్రకటించాల్సింది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, అయినప్పటికీ రైతులకు మరింత భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని వీ+ూ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని తెలిపారు.

**కొత్తగా ఆరు ఆయిల్‌పామ్ మిల్లులు...**

రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట, అప్పారావుపేట, నర్మెట్టలో, గోద్రెజ్ ఆధ్వర్యంలో అంజనాపురంలో మిల్లులు పనిచేస్తున్నాయని చెప్పారు. మరో ఆరు మిల్లుల నిర్మాణ పనులు కల్లూరుగూడెం, ఇంచెర్ల, పెద్దరాతు, రేగొండ/చిన్నపాక, యాచారం, శంకరంరెడ్డిపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదికి ఇవి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రిఫైనరీ, ఆధునిక ప్యాకేజింగ్ కేంద్రం ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. మిల్లుల ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు.

**10 వేల ఎకరాల్లో పంట ఉంటే ఫ్యాక్టరీ ఏర్పాటు...**

ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఒక ఫ్యాక్టరీ నిరంతరాయంగా పనిచేయాలంటే కనీసం 10 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట హార్వెస్టింగ్ దశకు రావాల్సి ఉంటుందని వివరించారు. ఇప్పటికే పలు ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అన్ని ఉమ్మడి జిల్లాల్లో మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ములుగు, భూపాలపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే ఫ్యాక్టరీల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామని, జనగామ, మహబూబాబాద్ ప్రాంతాల్లో కూడా ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తున్నందున అక్కడ అదనపు ప్రాసెసింగ్ సదుపాయాల ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆరు నెలల్లో ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో కనీసం 10--15 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరించేలా రైతులను ప్రోత్సహిస్తే అక్కడే ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు.

**మార్కెటింగ్, కోతుల బెడదకు పరిష్కారం...**

ఆయిల్‌పామ్‌కు మార్కెటింగ్ సమస్య ఉండదని మంత్రి తెలిపారు. పంట కొనుగోలు కోసం ప్రాసెసింగ్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, కోతుల బెడద, అడవి జంతువుల వల్ల కలిగే ఇబ్బందులు కూడా ఆయిల్‌పామ్ సాగుతో తగ్గుతాయని చెప్పారు. ఆయిల్‌పామ్ పంట ఎగుమతులకు కూడా అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీలు, చిన్నకారు రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం వరకు సబ్సిడీలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మల్చింగ్, షేడ్‌నెట్, డ్రిప్, స్ప్రింక్లర్ తదితర ఉద్యాన సదుపాయాలకు ప్రభుత్వం రాయితీలు అందిస్తోందన్నారు.

ఉద్యాన రంగ అభివృద్ధికి రూ.1,000 కోట్ల కార్యాచరణ...

వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుని ఈ సంవత్సరం సుమారు రూ.1,000 కోట్లతో ఉద్యాన పంటల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఫామ్‌పాండ్ల ఏర్పాటుకు కూడా సబ్సిడీ అందిస్తున్నామని, ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు ఉచితంగా ఫామ్‌పాండ్లు తవ్వుకునే అవకాశం ఉందన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్ పంట వరి తో పోలిస్తే తక్కువ నీరు అవసరమవుతుంది, మొక్క నాటిన తర్వాత సుమారు 40 సంవత్సరాల వరకు దిగుబడి అందించే అవకాశం ఉన్నందున రైతులు ఈ పంట వైపు దృష్టి సారించాలని మంత్రి కోరారు.


**బొప్పాయి మార్కెట్ ఏర్పాటుపై పరిశీలన...**

జుక్కల్ నియోజకవర్గంలో బొప్పాయి మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కోరిన అంశంపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం అక్కడ సుమారు 36 ఎకరాల్లో మాత్రమే బొప్పాయి సాగు జరుగుతున్నందున తక్షణం ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేసే అవకాశం లేదని తెలిపారు. అయితే సాగు విస్తీర్ణం పెరిగి, మార్కెట్ అవసరం ఏర్పడితే తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

పోడు వ్యవసాయం చేస్తున్న రైతులను కూడా సోలార్ వ్యవస్థ వైపు మళ్లించి, భవిష్యత్తులో ఉద్యాన పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌కు సమీప ప్రాంతాల్లో పండే ఉద్యాన పంటలను ఎగుమతి చేసే అవకాశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తరణతో రైతుల ఆదాయాన్ని పెంచడం, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేయడం, మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## సాంస్కృతిక రంగ చరిత్రలో సెప్టెంబర్ 16వ తేదీ చరిత్రలో నిలిచి పోతుందని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డా.కె.వి.రమణాచారి ఉద్ఘాటించారు.



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 16: మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ కళారులను ఏక తాటిపైకి తెచ్చి 1991 సెప్టెంబర్ 16వ తేదీన రవీంద్ర భారతిలో మాయా వినోదం పేరుతో రాష్ట్ర స్థాయి ఉత్సవాలు నిర్వహించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన కార్యాలయంలో ఈ 16వ బుధవారం మధ్యాహ్నం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఆనంద లహరి, ఊయల కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డ్ గ్రహీత చొక్కాపు వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముప్పై ఐదు సంవత్సరాల క్రితం డా.కె.వి.రమణాచారి సాంస్కృతిక శాఖ డైరెక్టర్ గా ఉన్నప్పుడు మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ రంగాల వారిని కలిపి నిర్వహించిన అనంతరం 35 సంవత్సరాలుగా సదరు అనవాయితీ కొనసాగటం అద్భుతమని చొక్కాపు వెంకటరమణ పేర్కొన్నారు. ఈ మూడు రంగాలకు చెందిన సీనియర్ కళాకారులు సినీ నటులు జెన్నీ, మైమ్ కళాధర్, మిమిక్రీ మల్లం రమేష్, మ్యాజిక్ రఘుబాబు, రామడుగు వసంత్, మనోజ్ కుమార్ , భవిరి శివ, నటులు జబర్దస్త్ రాకేష్ , రాము, అశోక్ , రాంబాబు, క్రాంతికార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల నుంచి హాజరైన త్రీ ఎం కళాకారులను డా.రమణాచారి సత్కరించారు. తొలుత మల్లం రమేష్ స్వాగతం పలికారు. రామడుగు వసంత్, భవిరి శివ లకు ప్రత్యేక పురస్కారం అందజేశారు. డా.నేరెళ్ళ వేణుమాధవ్, డా.బి.వి.పట్టాభిరామ్ సేవలను ప్రస్తుతించుకున్నారు. ప్రతీ ఏటా సెప్టెంబరు16 వ తేదీని త్రీ ఎం దినోత్సవంగా పరిగణించాలని సమావేశం తీర్మానించింది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత

గురువారం ,సెప్టెంబర్,17, 2026

www.trinetnews.com

# ఈ నెల 18న హీరో కిరణ్ అబ్బవరం సమర్పణలో కేఏ ప్రొడక్షన్స్, పౌర్ణమి ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఇంట్రెస్టింగ్ మూవీ “హతః” టీజర్ రిలీజ్



హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16.

పౌర్ణమి ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ తో కలిసి హీరో కిరణ్ అబ్బవరం తన కేఏ ప్రొడక్షన్స్ లో నిర్మిస్తున్న సినిమా “హతః”. ఈ చిత్రాన్ని కిరణ్ అబ్బవరం సమర్పణలో శివశంకర నాయుడు. వై నిర్మిస్తున్నారు. అనుష్ గోరక్ దర్శకత్వం వహిస్తున్నారు. “హతః” సినిమాలో కుష్బు, రెహమాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టుస్వామి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ రోజు మేకర్స్ ఈ సినిమా టీజర్ అనౌన్స్ మెంట్ చేశారు.

ఈ నెల 18న “హతః” సినిమా టీజర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్ తో ఈ మూవీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో సినిమా టీజర్ పై మంచి అంచనాలు ఏర్పడుతున్నాయి. “హతః” సినిమామాలో కొత్త తరహా కథను స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయబోతున్నారు అనే ఇంప్రెషన్ మూవీ లవర్స్ లో ఏర్పడుతోంది.నటీనటులు – రెహమాన్, కుష్బు, తనూజ పుట్టుస్వామి, నమ్రిత.ఎంవీ, తదితరులుటెక్నీషియన్స్పబ్లిసిటీ డిజైన్ – అనంత్ కంచెర్లకాస్ట్యూమ్ డిజైనర్ – మేఘన గుమ్మడిఆర్ట్ డైరెక్టర్ – మక్కెన విజయ్ కుమార్, జీమోన్వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ – జునైద్ ఉల్లా, హైకా స్టూడియోస్ అసోసియేట్ ప్రొడ్యూసర్ – రితికేష్ గోరక్ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – అల్లు బాలకృష్ణలైన్ ప్రొడ్యూసర్ – వెంకట్ రాహుల్ఎడిటర్ – అఖిల్ చక్రవర్తిమ్యూజిక్ – జేసిన్ జార్జ్‌కో ప్రొడ్యూసర్స్ – వినీల సాహిత్య, కుష్బుబ్యానర్స్ – కేఏ ప్రొడక్షన్స్, పౌర్ణమి ఎంటర్ టైన్ మెంట్స్ప్రొడ్యూసర్స్ – కిరణ్ అబ్బవరం, శివశంకర నాయుడు. వైస్క్రిప్ట్, డీవోపీ, డైరెక్షన్ – అనుష్ గోరక్పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)

# ఏ నిమిషానికి ఏమి జరుగునో' చిత్రం నుంచి 'ఏదో బాగుందే..' పాటను విడుదల చేసిన హీరో శ్రీవిష్ణు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16.

రాజు వెడ్స్ రాంబాయ్ చిత్రంతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న అఖిల్ రాజ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఏ నిమిషానికి ఏమి జరుగునో'. ఒక విభిన్నమైన సస్పెన్స్ థ్రిల్లర్ రూపొందిస్తున్న ఈ సినిమాలో రతిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సాయితేజ దర్శకుడు. లక్కీ మీడియా, కేడీ అండ్ కో బ్యానర్స్‌పై బెక్కెం వేణుగోపాల్, దీవెల శ్రీనివాసరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణనంతర పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రం ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.కాగా ఈ చిత్రం నుంచి కృష్ణకాంత్ రచించిన ఏదో బాగుందే అనే లిరికల్ వీడియోను ప్రముఖ యువ కథానాయకుడు శ్రీవిష్ణు విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు మాట్లాడుతూ '' సాంగ్ చాలా ఫ్రెష్‌గా ఉంది.. విజువల్స్ బాగున్నాయి. సాంగ్ అందరికి నచ్చుతుంది. సంగీత దర్శకుడు శశాంక్ మంచి ట్యూన్ అందించాడు. ఈ సినిమా టైటిల్‌తో సహా అన్ని ఫ్రెష్‌గా ఉన్నాయి. టైమ్ లూప్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను రూపొందించారని తెలిసింది. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తుంటాయి. తప్పకుండా ఈ సినిమా విజయం సాధించి ఈ సినిమాకు పనిచేసిన అందరికి మంచి పేరు తీసుకరావాలని కోరుకుంటున్నాను' అన్నారు.

అఖిల్ రాజ్, రతిక, షైనింగ్ ఫణి, రాజేష్ ఉల్లి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్: శశాంక్ తిరుపతి, కో ప్రొడ్యూసర్: ఠాగూర్, నితీష్, నిఖిల్, డీవోపీ: రవికిరణ్ బోయడపు, నిర్మాతలు: బెక్కెం వేణుగోపాల్, దీవెల శ్రీనివాసరావు, రచన–దర్శకత్వం: సాయితేజ.

# ప్రసాద్ ల్యాబ్‌లో వైభవంగా 'నీ నానుండి దూరంగా' గ్రాండ్ సాంగ్ లాంచ్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16.

మీవీ ప్రొడక్షన్ నిర్మాణంలో రూపొందిన 'నీ నానుండి దూరంగా' సాంగ్ లాంచ్ కార్యక్రమం ఇటీవలే హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో వైభవం గాజరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల, ప్రముఖ నటుడు వికాస్ వశిష్ఠ ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

'నీ నానుండి దూరంగా' సాంగ్ ను జ్ఞానానంద దర్శకత్వంలో రూపొందించారు .చిత్రానికి రామ్‌చరణ్ మాటూరి సంగీతాన్ని అందించారు. ప్రేమ, భావోద్వేగాలకు ప్రాధాన్యతనిస్తూ తెరకెక్కిన ఈ సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది.

ఈ సాంగులో హీరోగా అభిరామ్ పాత్రలో గిరిధర్ నటిస్తుండగా, హీరోయిన్‌గా జానకి పాత్రలో మధు కనిపించనున్నారు.

గ్రాండ్ సాంగ్ లాంచ్ సందర్భంగా సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. చిత్ర బృందానికి తమ అభినందనలు తెలియజేశారు.

: నీ నానుండి దూరంగా సాంగ్
నిర్మాణ సంస్థ: మీవీ ప్రొడక్షన్స్
క్రియేటెడ్ బై: జ్ఞానానంద
సంగీతం: రామ్‌చరణ్ మాటూరి
హీరో: గిరిధర్
హీరోయిన్: మధు --
పి ఆర్ ఓ: వీరబాబు

# మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:

మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు తన మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని హరీశ్‌రావును ప్రశ్నించారు. “అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?” అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు.

గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

# కాగితం పడవలు' చాలా ప్యాషన్‌తో తీసిన సినిమా. నా వంతుగా వెయ్యి టికెట్లు కొంటాను. ఇలాంటి మంచి సినిమాకు అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను: ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16.

వర్ధన్, కృష్ణప్రియ హీరో హీరోయిన్లుగా ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో తెరకెక్కుతున్న రా అండ్ రస్టిక్ లవ్‌స్టోరీ 'కాగితం పడవలు'. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్లపై కీర్తన నరేష్, ం. =. ప్రసాద్ రెడ్డి, వెంకట్రాజుల, గాయత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సెప్టెంబర్ 18న ఈ చిత్రం ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను ఈ వేడుకకు రావడానికి కారణం డైరెక్టర్ తుకారాం. 'ఫలక్‌నుమా దాస్' అసిస్టెంట్ డైరెక్టర్స్ కావాలని కాస్టింగ్ కాల్ పెట్టాను. అప్పుడు వచ్చిన డైరెక్టర్ తుకారాం. తనకి ఇష్టమైన సినిమా 'ఒసేయ్ రాములమ్మ' అని చెప్పాడు. నిజంగా అలాంటి ఆన్సర్ నేను ఎవరి దగ్గర వినలేదు. తర్వాత కొంతకాలం పని చేశాక తను సొంతగా డైరెక్టర్ చేసుకోవాలని ప్రయత్నాలు మొదలు పెట్టాడని నాకు అర్థమై, తన ప్రయత్నాలు చేసుకోమని పంపించాను. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు మా జర్నీ కొనసాగుతుంది. నా సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ ఏది రిలీజ్ అయినా మొదట తన నుంచే కాల్ వస్తుంది. తను చాలా మొండివాడు. ఈ సినిమా టైటిల్ డిజైన్‌లో కూడా తన పట్టుదల కనిపిస్తుంది. ఎన్ని కష్టాలు వచ్చినా ఈ సినిమాని ఇక్కడి వరకు తీసుకొచ్చాడు. అలాగే తనకి సపోర్ట్ చేసిన నిర్మాతలకు కూడా ధన్యవాదాలు. సినిమా చేయడానికి చాలా ప్యాషన్ కావాలి. అలాంటి ప్యాషన్ ఉన్న నిర్మాతలు దొరకడం నిజంగా చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి నిర్మాతలు గెలవాలని కోరుకుంటున్నాను. నాకు అయినంత సపోర్ట్ ఈ సినిమాకి చేయాలని ఉంది. ఇలాంటి టీమ్‌కి అందరం కలిసి సపోర్ట్ చేయాలి. నా వంతుగా మొదటి రోజు వెయ్యి టికెట్లు కొని అందరికీ పంచుతాను. వర్ధన్, కృష్ణప్రియ, అందరూ కూడా చాలా ప్యాషన్‌తో పనిచేశారు అనిపిస్తోంది. మ్యూజిక్ చాలా బాగుంటుంది. అందుకే T-Series వాళ్లు తీసుకున్నారు. కచ్చితంగా మీరందరూ గెలవాలి. మీ అందరికీ మంచి జరుగుతుందని కోరుకుంటున్నాను.





హీరో వర్ధన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విశ్వక్ అన్న ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి ఎన్నోసార్లు ఎన్నో అడ్డంకులు వచ్చాయి. అడ్డంకులన్నిటినీ ప్రొడ్యూసర్లు అధిగమించారు. ఈరోజు ఎక్కడ వరకు వచ్చి ఈ వేడుక చేస్తున్నామంటే, దీనికి ప్రధాన కారణం మా నిర్మాతలు. ఈ సినిమా ఎమోషనల్‌గా నాకు చాలా కనెక్ట్ అయింది. నటీనటులందరికీ, టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ. సెప్టెంబర్ 18న అందరూ ఈ సినిమాని థియేటర్‌లో చూస్తారని కోరుకుంటున్నాను.

ప్రొడ్యూసర్ కీర్తన మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సెప్టెంబర్ 18న సినిమా ఆడియన్స్ ముందుకు వస్తుంది. అందరికీ నచ్చుతుంది. తప్పకుండా చూస్తారని భావిస్తున్నాను. విశ్వక్ గారు రావడం చాలా ఆనందంగా ఉంది. ఆయన సపోర్ట్‌ని మర్చిపోలేను. డైరెక్టర్ గారు చాలా అద్భుతమైన సినిమా తీశారు. కచ్చితంగా మీరు అందరూ వెళ్లి థియేటర్‌లో చూడండి. మీ అందరికీ నచ్చుతుంది.

డైరెక్టర్ తుకారాం మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విశ్వక్ అన్న నమ్మిన వారి వెంట నిలబడతారు. దానికి ఉదాహరణ ఇదే. నాకు ఎప్పుడూ సపోర్ట్ చేస్తుంటారు. 'ఈ నగరానికి ఏమైంది' రిలీజ్ కాక ముందు నుంచి విశ్వక్ తెలుసు. మా నిర్మాతలు లేకపోతే మేము ఇక్కడ వరకు వచ్చేవాళ్లం కాదు. ప్రతి అడుగులో సపోర్ట్ చేశారు. ఇది నాకు చాలా పెద్ద ఎమోషనల్ జర్నీ. నరేష్ గారు ఇండస్ట్రీకి పరిచయం చేసే బాధ్యతను తీసుకున్నారు. ఆయన సపోర్ట్‌ని నేను మర్చిపోలేను. కృష్ణప్రియ ఈ సినిమాకి చాలా సపోర్ట్ చేసింది. వర్ధన్ చాలా కమిట్మెంట్ ఉన్న యాక్టర్. తను బలంగా నిలబడ్డాడు కాబట్టే ఈ సినిమా ఇక్కడికి వచ్చింది. అలాగే మా టీంలో పని చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాకి బెస్ట్ మ్యూజిక్ ఇచ్చారు. ఈ మ్యూజిక్ కోసం మీరు మరొకసారి సినిమా చూస్తారు. అందరికీ పేరుపేరునా థాంక్స్.

నానాజీ మాట్లాడుతూ.. విశ్వక్ సేన్ గారితో 'పాగల్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాలు చేశాను. రెండిట్లో ఆయన నన్ను చితక్కొట్టారు. ఆయన ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. తుకారాం గారు ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.

వేదవ్యాస్ మాట్లాడుతూ.. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన విశ్వక్ అన్నకి థాంక్యూ. మాకు ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి, నిర్మాతలకు ధన్యవాదాలు. 'కాగితం పడవలు' ప్యూర్ రా అండ్ రస్టిక్ లవ్ స్టోరీ. అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

హీరోయిన్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విశ్వక్ సేన్ గారికి ధన్యవాదాలు. మా సినిమా సెప్టెంబర్ 18న రిలీజ్ అవుతుంది. తప్పకుండా అందరూ వెళ్లి థియేటర్‌లో చూస్తారని కోరుకుంటున్నాను.

నిర్మాత అంజనప్ప మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వక్ సేన్ గారికి కృతజ్ఞతలు. చాలా కష్టపడి ఈ సినిమా చేశాం. కథ చాలా అద్భుతంగా ఉంటుంది. తప్పకుండా మీరందరూ థియేటర్‌లో చూసి ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. ఈ వేడుకలో సినిమా యూనిట్ అందరూ పాల్గొన్నారు.

నటీనటులు: వర్ధన్, కృష్ణప్రియ
రచన & దర్శకత్వం: ఎంజీఆర్ తుకారాం
నిర్మాతలు: కీర్తన నరేష్, T. R. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప
సంగీతం : AIS.నౌఫల్ రాజాడీవోపీ: రుద్రసాయి
ఎడిటర్: జెస్విన్ ప్రభుకాస్ట్యూమ్స్: కిరణ్ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం.హిమ బిందుసాహిత్యం: రెహమాన్పీఆర్వో: తేజస్వి సజ్జా

# న్యూ ఏజ్ మ్యూజికల్ ఫిల్మ్‌గా 'పాటకు ప్రాణం'.. ఘనంగా ప్రారంభోత్సవం

హెచ్.టీ సినిమాస్ ఎల్.ఎల్.పి బ్యానర్‌పై హేమల్ తుమ్మపూడి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కనున్న తొలి చిత్రం 'పాటకు ప్రాణం' హైదరాబాద్‌లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్‌లో ఘనంగా ప్రారంభమైంది.

ఈ చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు సురేందర్ రెడ్డి, ప్రముఖ హీరో నిఖిల్ ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంగీతానికి, భావోద్వేగాలకు ప్రాధాన్యతనిస్తూ తెరకెక్కనున్న ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. ఈ మ్యూజికల్ ఫిల్మ్‌లో యువ నటులు సుదర్శన్, సాత్విక జంటగా నటిస్తున్నారు. సీనియర్ నటుడు తనికెళ్ల భరణి కీలక పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు రాజీవ్ కనకాల, అనితా చౌదరి, రఘు కారుమంచి, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభం కానుందని దర్శక నిర్మాత హేమల్ తుమ్మపూడి తెలిపారు. వైవిధ్యమైన కథాంశంతో, సంగీతానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు పేర్కొన్నారు.

అనంతరం కార్యక్రమంలో,దర్శకుడు హేమల్ తుమ్మపూడి మాట్లాడుతూ , “ముందుగా మా లాంటి యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇక్కడికి విచ్చేసిన మీడియా మిత్రులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హీరో నిఖిల్ గారికి, దర్శకుడు సురేందర్ రెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. మా చిత్రబృందాన్ని ఆశీర్వదించేందుకు వచ్చిన నటీనటులందరికీ ధన్యవాదాలు.

ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో తనికెళ్ల భరణి గారు, సుధర్శన్ గారు నటిస్తున్నారు. వీరితో పాటు రాజీవ్ కనకాల గారు, అనితా చౌదరి గారు, రఘు కారుమంచి గారు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సుమారు 60 ఏళ్లుగా వెనుకబడిపోయిన రామయ్య అనే వ్యక్తి, అలాగే 20 ఏళ్ల యువకుడు కలిసి ప్రారంభించే మ్యూజికల్ జర్నీ చుట్టూ మా సినిమా కథ సాగుతుంది. ఇది న్యూ ఏజ్ మ్యూజికల్ డ్రామా. సినిమాలో చాలా పాటలు ఉంటాయి. మా చిత్రానికి శేఖర్ చంద్ర అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది ద్వితీయార్థంలో మంచి తేదీని చూసుకుని థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. మా ఈ ప్రయాణంలో ముందుకు సాగేందుకు మీడియా, ప్రేక్షకుల నుంచి ఇదే విధమైన సహకారం, ఆశీర్వాదాలు కొనసాగాలని కోరుకుంటున్నాను”.

తనికెళ్ల భరణి గారు మాట్లాడుతూ ,"“ఈ సినిమాపై ఎంతో ప్యాషన్‌తో, నమ్మకంతో పనిచేస్తున్న ఈ యువ దర్శకుడి కాన్ఫిడెన్స్ మీకు కూడా కనిపిస్తుందని అనుకుంటున్నాను. ఆయన ఎన్నారై అయినప్పటికీ, సినిమా చేయాలనే తపనతో ఈ ప్రాజెక్ట్‌ను చాలా అంకితభావంతో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు చాలా ఛాలెంజింగ్ స్క్రిప్ట్ ఉంది. ముఖ్యంగా పాటలకు చాలా ప్రాధాన్యత ఉంది. సాధారణంగా సినిమాలో కథకు తగ్గట్టుగా పాటలు వస్తుంటాయి. కానీ ఈ సినిమాలో మాత్రం కథే పాటల చుట్టూ తిరుగుతుంది. గతంలో ఇలాంటి నేపథ్యంతో వచ్చిన సినిమా 'శంకరాభరణం'. 'పాటకు ప్రాణం' సినిమాను 'శంకరాభరణం'తో పోల్చడం లేదు. అయితే ఆ సినిమాలో ఉన్న సంగీత స్ఫూర్తి ఈ సినిమాలో కూడా కనిపిస్తుంది.

ఈ చిత్రంలో ఒక పాత తరం సంప్రదాయ సంగీత విద్వాంసుడికి, ఈ తరం జెన్–గ సంగీతకారుడికి మధ్య ఉండే ఆసక్తికరమైన కలయికను చూపించబోతున్నారు. ఈ సినిమా దర్శకుడిపై నాకు పూర్తి నమ్మకం ఉంది. ఇలాంటి మంచి కథలు, సినిమాలు రాబోయే తరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తాయని ఆశిస్తున్నాను.”

రాజీవ్ కనకాల గారు మాట్లాడుతూ ,"“భరణి గారు ఈ సినిమా గురించి చాలా చక్కగా వివరించారు. జెన్–జెడ్



ప్రేక్షకుల కోసం ఇలాంటి సినిమా తీసుకొస్తున్న దర్శకుడు హేమల్‌కు ముందుగా అభినందనలు.సినిమా విడుదలైన తర్వాత ఈ మ్యూజికల్ జర్నీ అందరినీ తప్పకుండా అలరిస్తుందని, స్ఫూర్తినిస్తుందని నమ్ముతున్నాను. ఇక నా పాత్ర విషయానికి వస్తే.. 'లిటిల్ హార్ట్స్' హిట్ సినిమా తర్వాత అనితా చౌదరి గారితో మరోసారి కలిసి నటిస్తున్నాను. మంచి స్క్రిప్ట్ కుదిరితే ఈ సినిమాతో కూడా మా హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని ఆశిస్తున్నాను. సుధర్శన్, దర్శకుడు హేమల్‌కు, అలాగే అందమైన హీరోయిన్ సాత్వికకు మంచి విజయం దక్కాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా మంచి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందరూ మమ్మల్ని ఆదరించి, ఈ సినిమాకు మీ సహకారం అందించాలని కోరుతున్నాను.”

అనితా చౌదరి గారు మాట్లాడుతూ ,"“ఈ యువ దర్శకుడు హేమల్‌తో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమాకు సంబంధించి హేమల్ నాకు ఫోన్‌లో కథ చెప్పినప్పుడే ఆయనలో ఉన్న అదే ఎనర్జీ, అదే నమ్మకం నాకు కనిపించింది. ప్రతిసారీ ఆయనతో మాట్లాడటం, ఈ సినిమా గురించి తెలుసుకోవడం చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది. తనికెళ్ల భరణి గారితో, రాజీవ్ కనకాల గారితో మరోసారి కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. అలాగే ఈ సినిమాలో సుధర్శన్ తల్లిగా నటించే అవకాశం ఇచ్చినందుకు చాలా ధన్యవాదాలు. మమ్మల్ని, ఈ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరినీ మీ అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.”

హీరో సుధర్శన్ వంగల మాట్లాడుతూ ,"“మా కార్యక్రమానికి విచ్చేసి మమ్మల్ని ఆశీర్వదించిన మీడియా మిత్రులందరికీ, ముఖ్య అతిథులుగా వచ్చిన నిఖిల్ గారికి, సురేందర్ రెడ్డి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

ఈ సినిమాలో నేను అరుణ్ అనే పాత్రలో నటిస్తున్నాను. ఇంతమంది ప్రతిభావంతులైన నటీనటులతో కలిసి ఈ సినిమాలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా దర్శకుడు హేమల్ చాలా చిన్న వయసులోనే ఎంతో ప్యాషన్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇలాంటి మ్యూజికల్ సినిమాలు చాలా అరుదుగా వస్తుంటాయి. అందుకే మా సినిమాను ప్రేక్షకులు ఆదరించి, మాకు అండగా నిలవాలని కోరుకుంటున్నాను. ప్రేక్షకులు థియేటర్లలో ఒక అద్భుతమైన అనుభూతిని పొందేలా మంచి సినిమాను అందించగలమనే నమ్మకం మాకు ఉంది. మా సినిమాకు మీ అందరి ఆశీస్సులు, సహకారం ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను.”

హీరోయిన్ సాత్విక మాట్లాడుతూ ,"“మా సినిమాకు మద్దతుగా వచ్చి ప్రోత్సహిస్తున్న మీడియా మిత్రులందరికీ, ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సినిమాలో నేను రాధ పాత్రలో నటిస్తున్నాను. అరుణ్ జీవిత ప్రయాణంలో రాధ పాత్ర కూడా ఒక ముఖ్యమైన భాగంగా ఉంటుంది.ఇంతమంది ప్రతిభావంతులైన నటీనటులు, టెక్నీషియన్స్‌తో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా కోసం ఎంతో ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నాను. సినిమా మంచి





విజయం సాధించాలని ఆశిస్తున్నాను.”

నిర్మాత శ్రీరామ్ తుమ్మపూడి గారు మాట్లాడుతూ ,"మా కార్యక్రమానికి సమయం కేటాయించి విచ్చేసిన ముఖ్య అతిథులు నిఖిల్ గారికి, సురేందర్ రెడ్డి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు. ముఖ్యంగా రాజీవ్ కనకాల గారు, తనికెళ్ల భరణి గారు, అనితా చౌదరి గారు అందించిన సహకారానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. మా సినిమాకు మీ అందరి సహకారం, ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాను ఆదరించి మమ్మల్ని ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాను.”

డీఓపీ సంజీత్ సింగ్ మాట్లాడుతూ, ""“అందరికీ నమస్కారం. 'పాటకు ప్రాణం' సినిమాలో పనిచేసే అవకాశం ఇచ్చిన దర్శకుడు హేమల్ గారికి ముందుగా నా ధన్యవాదాలు.హేమల్ గారికి సినిమా క్రాఫ్ట్‌పై మంచి పట్టు ఉంది. ప్రతి షాట్‌కు ఉన్న ప్రాధాన్యతను ఆయన అర్థం చేసుకుంటారు. కథకు ఏది అవసరమో, ఏది అవసరం లేదో తెలుసుకుని, సినిమాను చాలా ఎఫిషియెంట్‌గా తెరకెక్కిస్తున్నారు. ముఖ్యంగా పాటలను చిత్రీకరించే విషయంలో కూడా చాలా ఆసక్తికరమైన విషయాలను చూపించబోతున్నాం. ఈ అద్భుతమైన నటీనటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం కూడా నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.”

ఎడిటర్ ప్రభాత్ రెడ్డి మాట్లాడుతూ, “అందరికీ నమస్కారం. హేమల్‌తోనే నా ఫిల్మ్ మేకింగ్ జర్నీ కూడా ప్రారంభమైంది. హేమల్ నాకు చాలా సన్నిహితమైన స్నేహితుడు. మేమిద్దరం కాలేజీ రోజుల్లో కలిసి మా మొదటి షార్ట్ ఫిల్మ్ చేశాం. ఇప్పుడు ఇన్ని సంవత్సరాల తర్వాత మరోసారి కలిసి 'పాటకు ప్రాణం' సినిమాతో పనిచేస్తుండటం చాలా సంతోషంగా, ఎగ్జైటింగ్‌గా ఉంది. మళ్లీ హేమల్‌తో కలిసి ఈ జర్నీలో భాగం కావడం ఎంతో ఆనందంగా ఉంది.”

నటీ నటులు: సుదర్శన్, సాత్విక,తనికెళ్ల భరణి,రాజీవ్ కనకాల, అనితా చౌదరి, రఘు కారుమంచి, బ్రహ్మాజీ తదితరులు.

**సాంకేతిక వర్గం :**
రచన & దర్శకత్వం: హేమల్ తుమ్మపూడి
నిర్మాతలు: శ్రీరామ్ తుమ్మపూడి, హేమల్ తుమ్మపూడి
కో–ప్రొడ్యూసర్: సి.ఆర్. చక్రవర్తి
ఛాయాగ్రహణం: సంజీత్ సింగ్
కూర్పు: ప్రభాత్ రెడ్డి బండ
సంగీతం: శేఖర్ చంద్ర
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబీ రెడ్డి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: అక్కినేని శ్రీనివాస రావు
పీఆర్ఓ : దినేష్ కోయ

## నిజాం పాలన నుంచి హైదరాబాద్ సంస్థాన విముక్తి కోసం జరిగిన పోరాటం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలోనే అత్యంత కీలకమైన ఘట్టం

**హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**
. దేశానికి ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో' (ప్రత్యక్ష పోలీసు చర్య) ద్వారా సంస్థాన ప్రజలకు మరో 13 నెలల తర్వాత విముక్తి లభించింది. ఈ చారిత్రక దినోత్సవానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీని 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా జరుపుకోవాలని మార్చి 12, 2024న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అంతేకాకుండా,ఈవిముక్తి చరిత్రను భద్రపరచడానికి సంస్కృతి మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా 'liberationhyderabad.org' వర్చువల్ మ్యూజియాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగా,సెప్టెంబర్ 17, 2026న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో 79వ హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు.
ఈ వేడుకలకు భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా..



తెలంగాణ గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లా విశిష్ట అతిథిగా.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు హాజరుకానున్నారు.
మన పూర్వీకుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకం కాబట్టి ఈ చారిత్రక వేడుకలను మీడియా ప్రతినిధులు హాజరై కవర్ చేయాల్సిందిగా మనవి
శ్రీ.జి.కిషన్ రెడ్డి గారు. బొగ్గు మరియు ఘనుల శాఖ మంత్రి.

## గణేష్ నిమజ్జనం కోసం గోధుమకుంట వద్ద స్థల పరిశీలన చేసిన మున్సిపల్ చైర్పర్సన్ అధికారులు

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు16(ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో బుధవారం రోజున మధ్యాహ్నం గోధుమకుంట వద్ద స్థల పరిశీలన చేసి గణేష్ విగ్రహాల నిమర్జనం ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ నుండి బారికేడ్లను, క్రేన్ మరియు లైటింగ్, ఇతర అవసరమైన వసతులను ఏర్పాట్లు చేయడం కోసం ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్, కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్ వలిగొండ అంజనేయులు,సిఐ మాదాస్ శంకర్, ఆలేరు



ఎస్హెచ్ఓ ఉదయ్ కిరణ్ తో చర్చించడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల నిమర్జనం జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేయిస్తామని బీజన బాలమణి భాస్కర్ తెలిపినారు.


## డా. వలిగొండ నరసింహకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అభినందనలు.

**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
ాృనియా యూనివర్సిటీ 85వ స్నాతకోత్సవంలో పొలిటికల్ సైన్స్ విభాగంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా సాధించిన డా. వలిగొండ నరసింహను పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రత్యేకంగా అభినందించారు..ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ సామాజిక స్పృహతో విద్యార్థి నాయకులు చేపట్టే పరిశోధనలుసమాజానికిఎంతోఉపయోగపడతాయని అన్నారు. మాదిగ, దళిత, బహుజన విద్యార్థి ఉద్యమాల నేపథ్యం నుంచి వచ్చిన డా. వలిగొండ నరసింహ ఉన్నత విద్యలో రాణించి పరిశోధనా



రంగంలో డాక్టరేట్ సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యతో పాటు సామాజిక అంశాలపై పరిశోధనలు కొనసాగించడం ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు

## సంగారెడ్డి జిల్లా పెద్దకంజర్ల గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆరుగురు విద్యార్థుల మృతి ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 16:**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామ శివారులో గణేష్ నిమజ్జనం సందర్భంగా శిరీష చారిటబుల్ ట్రస్టుకు చెందిన ఆరుగురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థుల మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో చిన్నారులను కోల్పోయిన కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు, ఘటనకు సంబంధించిన పరిస్థితులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
రాష్ట్రవ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారులు, పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా పిల్లలు, విద్యార్థులు నీటిలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాల్లో ప్రమాదకరమైన లోతైన ప్రాంతాలను గుర్తించి ప్రజలు అక్కడికి వెళ్లకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. గజ ఈతగాళ్లు, రక్షణ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
తల్లిదండ్రులు కూడా గణేష్ నిమజ్జనాల సమయంలో తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పిల్లలు చెరువులు, కాలువలు, ఇతర నీటి వనరుల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## గణపతి సన్నిధిలో సోమేశ్ జన్మదిన వేడుకలు

**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: హాలియా క్లబ్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ గణపతి యూత్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సముద్రాల సోమేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా హాలియా క్లబ్ సభ్యులు, మిత్రులు కలిసి సోమేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గణపతి సన్నిధిలో కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.
సోమేశ్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హాలియా క్లబ్ సభ్యులు, శ్రీలక్ష్మీ గణపతి యూత్ సభ్యులు, మిత్రులు



తదితరులు పాల్గొన్నారు.

## హిట్ మెషిన్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్ న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ 'బా బా బ్లాక్ షీప్' నుంచి సెకండ్ సాంగ్ 'వెవెలా ఊహలే చూపినా..' సాంగ్ రిలీజ్ - అక్టోబర్ 9న సినిమా భారీ విడుదల

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపొందుతోన్న న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ 'బా బా బ్లాక్ షీప్'. దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోపై వేణు దోనేపూడి నిర్మిస్తున్న ఈ మూవీకి గుణి మంచికంటి దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 9న సినిమా రిలీజ్ అవుతుంది. టిను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ , విష్ణు, కార్తికేయ, విస్మయశ్రీ, మాళ్వీ మల్హోత్రా, కశ్యప్, రాజారవీంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.
మేఘాలయా రాష్ట్రంలో పూర్తిగా చిత్రీకరణను జరుపుకున్న తొలి దక్షిణాది సినిమా ఇదే కావటం విశేషం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, రీసెంట్‌గా రిలీజైన 'ఆజా మేరీ జాని' సాంగ్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా నుంచి సెకండ్ సాంగ్ 'వెవెలా ఊహలే చూపినా..'ను రిలీజ్ చేశారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ఈ పాటను విడుదల చేసి చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు.
'వెవెలా ఊహలే చూపినా..' సాంగ్ నేపథ్యం విషయానికి వస్తే..తమకు కావాల్సిన ఓ అరుదైన బాక్స్ కోసం విలన్ గ్యాంగ్ వెతుకుతుంటుంది. అది హీరో, హీరోయిన్ దగ్గర ఉందని వారు భావిస్తుంటారు. అదే సమయంలో వాళ్లు విలన్స్ కంటపడతారు. మరోవైపు హీరో చేతిలో గన్ ఉంటుంది..అది ఊహించని రీతిలో పేలుతుంది. దీంతో హీరోహీరోయిన్‌లపై గ్యాంగ్ రివర్స్ ఫైరింగ్ స్టార్ట్ చేస్తారు. ఈ నేపథ్యంలో రేట్రో స్టైల్లో 'వెవెలా ఊహలే చూపినా..' సాంగ్ ప్లే అవుతుంటుంది.
ఈ సాంగ్‌ను కిట్టు విస్సాప్రగడ రాయగా..శ్రీ సాగర్ పాడారు. పాటను మళ్లీ మళ్లీ వినాలనిపించేలా డిఫరెంట్ బ్యాక్ డ్రాప్, మ్యూజిక్‌తో ఆసాంతం ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా..
చిత్ర నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ "ఇప్పటి వరకు రిలీజైన మా బా బా బ్లాక్ షీప్ మూవీ టీజర్, అజా మేరీ జాని సాంగ్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు 'వెవెలా ఊహలే చూపినా..' అనే సాంగ్‌ను మీ ముందుకు













తీసుకొస్తున్నాం. డిఫరెంట్ స్టైల్లో సాగే పాట ఇది. ఈ సాంగ్‌ను రిలీజ్ చేసిన మా అనిల్ రావిపూడిగారికి థాంక్స్. సినిమాను అక్టోబర్ 9న రిలీజ్ చేస్తున్నాం. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ఫైనల్ స్టేజ్‌లో ఉన్నాయి. మేఘాలయాలోనే పూర్తి సినిమాను కంప్లీట్ చేశాం. అక్కడే మొత్తం సినిమా షూటింగ్‌ను పూర్తి చేసుకున్న తొలి సౌత్ మూవీ ఇదే. ముఖ్యంగా చిరపుంజి వంటి అద్భుతమైన లొకేషన్స్‌లోనూ చిత్రీకరించాం. పక్కా ప్లానింగ్‌తో సినిమాను కంప్లీట్ చేశాం. మా డైరెక్టర్ గుణి, నటీనటులు, సాంకేతిక నిపుణులు సహా ఎంటైర్ టీమ్ సహకారంతో ఇది సాధ్యమైంది" అన్నారు.

**నటీనటులు :**
టిను ఆనంద్, ఉపేంద్ర , జార్జ్ మరియన్, అక్షయ్, కార్తికేయ, అభినవ్, శుభలేఖ సుధాకర్, హర్ష, కిషోర్ కృష్ణ, విస్మయశ్రీ, మాళవి, సమృద్ధి, విష్ణు ఓయ్, కశ్యప్, రాజా రవీంద్ర, కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అనీష్ కురివిల్లా, కాదంబరి కిరణ్ తదితరులు

సాంకేతిక బృందం :
బ్యానర్ : చిత్రాలయం స్టూడియోస్
నిర్మాత : వేణు దోనేపూడి
సహ నిర్మాత: కొండల్ జిన్నా
దర్శకత్వం : గుణి మంచికంటి
క్రియేటివ్ ప్రొడ్యూసర్: శ?వేత దోనేపూడి
సంగీతం : స్టీఫెన్, ఆనంద్
ఆర్ట్ : సాహి సురేష్
ఎడిటింగ్ : విజయ్ ముక్తవరపు
కెమెరామెన్ : అజయ్ అబ్రహం జార్జ్
కో డైటరెక్టర్ : కిషోర్ కృష్ణ
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వైశాఖ్ నాయర్, శ్రీద దోనేపూడి
కాస్ట్యూమ్స్ : ప్రియాంక శ్రీనివాస్
కొరియోగ్రఫీ : జెడి. మాస్టర్
యాక్షన్స్ : వింగ్ చున్ అంజి
పి.ఆర్.ఒ : మోహన్ తుమ్మల

## అక్టోబర్ 2 నుంచి 31 వరకు 'ప్రత్యేక ప్రచారం 6'లో గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చురుకైన భాగస్వామ్యం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తన అనుబంధ, సబార్డినేట్ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి లి2026 అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 31 వరకు నిర్వహించనున్న 'ప్రత్యేక ప్రచారం 6'లిలో చురుకుగా పాల్గొననుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛతను వ్యవస్థీకృతంగా అమలు చేయడం, పెండింగ్ అంశాలను తగ్గించడం ఈ ప్రచారం ప్రధాన లక్ష్యం.'ప్రత్యేక ప్రచారం 6'ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. సన్నాహక దశను సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు, అమలు దశను అక్టోబర్ 2 నుంచి 31 వరకు చేపట్టనున్నారు.
ఈ ఏడాది ప్రచారంలో లి"ఈ-వ్యర్థాల సమర్థవంతమైన సేకరణ, వర్గీకరణ, పారవేత"లికు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ-వేస్ట్ (మేనేజ్‌మెంట్) రూల్స్--2022 మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఈ-వ్యర్థాల నిర్వహణ చర్యలు చేపట్టనున్నారు.
ఈ-వ్యర్థాల పారవేతతో పాటు ఎంపీల నుంచి వచ్చిన సూచనలు, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన లేఖలు, అంతర్-మంత్రిత్వ శాఖల సమాచార మార్పిడి, పార్లమెంటరీ హామీలు, ప్రధానమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన సూచనలు, ప్రజా ఫిర్యాదులు, CPGRAమీ పరిధిలోని ప్రజా ఫిర్యాదు అప్పీల్స్‌కు సంబంధించిన పెండింగ్ అంశాలను సకాలంలో పరిష్కరించడంపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు.
స్వచ్ఛ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన అనుభవం కల్పించేందుకు ఈ ఏడాది ప్రచారంలో సేవలందించే ఫీల్డ్, అవుట్‌స్టేషన్ కార్యాలయాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు.
ఈ సందర్భంగా జూఔణ, చీదీజజ వంటి సంస్థలు బహిరంగ ప్రదేశాల పరిశుభ్రత కార్యక్రమాలు, భవనాల సుందరీకరణ, ఈ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించేందుకు అంగీకరించాయి.కావాలంటే దీన్ని ్తీఱఅవ్ చీజుఔ పేపర్ స్టైల్‌లో మరింత ఆకర్షణీయమైన హెడ్డింగ్, సబ్‌హెడ్డింగ్‌తో కూడా తయారు చేస్తాను.

## పనుల పురోగతిపై పీపీఏ సంతృప్తిలినిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచన పోలవరం ప్రాజెక్టు ను సందర్శించిన పీపీఏ బృందం

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ముఖ్య కార్యనిర్వహణాధికారి సంజీవ్ వోహ్రా నేతృత్వంలోని బృందం బుధవారం పరిశీలించింది. ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతం ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1,2 ల్లో జరుగుతున్న వివిధ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బృందం.. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసింది. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేసేందుకు వేగం పెంచాలని సూచించింది. పీపీఏ సభ్య కార్యదర్శి రఘురామ్, జలవనరుల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ కె. నరసింహమూర్తి, పర్యవేక్షక ఇంజినీర్ పి. రామచంద్రరావు తదితరులు బృందంలో ఉన్నారు. నిర్మాణ ప్రాంతంలో వివిధ విభాగాల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ సంస్థ ఏంఈఐఎల్ , జలవనరుల శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు.

**సమన్వయంతో సమస్యలకు పరిష్కారం**



ప్రాజెక్టు పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పీపీఏ దృష్టికి తీసుకురావాలని అధికారులు, నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులకు వారు సూచించారు. అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం కోసం పీపీఏతో సంప్రదిస్తూ సమన్వయం చేసుకోవాలని తెలిపారు. పనుల వేగానికి ఆటంకం కలిగించే అంశాలను ముందుగానే గుర్తించి పరిష్కరించుకోవాలని సూచించారు.
జలవనరుల శాఖ ఈఈలు కే బాలకృష్ణ, బి దామోదర్, డి శ్రీనివాస్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్ ) జనరల్ మేనేజర్ ఎ. గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి తదితరులు పీపీఏ బృందానికి ప్రాజెక్టులో జరుగుతున్న పనుల పురోగతిని వివరించారు. ఆయా నిర్మాణ ప్రాంతాల్లో జరుగుతున్న పనులు, వాటి ప్రస్తుత స్థితి, మున్ముందు చేపట్టాల్సిన పనులపై వివరాలు అందించారు.

**సీఎస్ఎంఆర్ఎస్ బృందం పరిశీలన**
పీపీఏ బృందంతో కలిసి, అనంతరం విడిగా సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్ఎంఆర్ఎస్) నిపుణుల బృందం కూడా ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించింది. గ్యాప్ 1,2 లలో పీ పీ ఏ తో పాటు సీఎస్ఎంఆర్ఎస్ బృందం నిపుణులు హరేంద్ర ప్రకాశ్, దీపముద్ర నాయక్, శాస్త్రవేత్త గౌరవ్ పాండే తదితరులు పర్యటించారు. ప్రాజెక్టులో మట్టి, రాయి నాణ్యత, తేమ శాతం పరిశీలించారు . గురువారం కూడా వీరు పరీక్షలు నిర్వహించనున్నారు. జలవనరుల శాఖ నాణ్యత విభాగం డీఈలు శివప్రసాద్, మల్లికార్జున, ఎంఈఐఎల్ నాణ్యత నియంత్రణ విభాగం డిప్యూటీ జనరల్ మేనేజర్ శంకరయ్య ఈ బృందం వెంట ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు పథకంనాలుగు నియోజకవర్గాలకు పాత దరఖాస్తుల బదిలీకి అవకాశం- హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వీపీ గౌతమ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 16:**
తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోఅల్పదాయ వర్గాల కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ సొంతింటి పథకానికి సంబంధించి 20-07-2026 తేదీన జారీ చేసిన డిమాండ్ నోటిఫికేషన్ ద్వారా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో అవకాశం కల్పించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ అండ్ హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్, (ఐఏఎస్) తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కింద దరఖాస్తు చేసుకొని, ప్రస్తుతం కింది నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నివసిస్తున్న అభ్యర్థులు తమ పాత దరఖాస్తును ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గానికి బదిలీ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు:
ఎల్‌బీ నగర్, గోషామహల్ ముషీరాబాద్, చాంద్రాయణగుట్ట
అర్హులైన అభ్యర్థులు తమ పాత దరఖాస్తు వివరాలతో తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోని కింది లింక్ ద్వారా 20-09-2026లోగా దరఖాస్తు బదిలీ కోసం అభ్యర్థించాలని వి.పి. గౌతమ్ సూచించారు.
దరఖాస్తు బదిలీ/స్థితి పరిశీలన లింక్:
హ్ట్ట్జూం:ళ/ళ్వ్వ్వ్.వ్శ్రీఖఅష్టుఖఞ.న్రశీజ.ఱఅ/ఏబతీవ-ఝ-ిబం అభ్యర్థి ప్రస్తుతం నివసిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గానికి మాత్రమే దరఖాస్తు బదిలీ చేయబడుతుందని, ఈ బదిలీ నివాస ధ్రువీకరణతో పాటు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించిన అన్ని అర్హతలు, నిబంధనల పరిశీలనకు లోబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం అభ్యర్థులు కొత్తగా లేదా ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించరాదన్నారు. దరఖాస్తు బదిలీ చేయడం వల్ల ఇంటి కేటాయింపుపై ఎలాంటి హక్కు ఏర్పడదని, దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధారణ నిర్దేశించిన కేటాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే అర్హులైన వారికి ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.
అభ్యర్థులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి నగదు చెల్లించవద్దని వి.పి. గౌతమ్ కోరారు. అధికారిక సమాచారం తెలంగాణ హౌసింగ్ బోర్డు అధీకృత మార్గాల ద్వారా మాత్రమే తెలియజేయబడుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు హ్ట్ట్జూం:ళ/ళ్వ్వ్వ్.వ్శ్రీఖఅష్టుఖఞ.న్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని. తెలంగాణ హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ నంబర్ 040-24603572ను కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# విద్యార్థులు మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పెద్దకంజర్ల గ్రామంలో వినాయక నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

# బి స్మార్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నియామకం నియామకం పత్రాలు అందచేసిన బి స్మార్ట్ రాష్ట్ర వర్క్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి




**, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం రోజు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులుగా నోముల బసవ రెడ్డి,జిల్లా అధ్యక్షులుగా కొండూరి మల్లేష్ గౌడ్,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా తీగల జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఏ.కీర్తి, కోశాధికారిగా ప్యారి బేగం లకు నియామక పత్రాలను అందజేసి, శాలువాలతొ సత్కకరించి శుభాకాంక్షలు తెలిపిన బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.పగిడాల జలంధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిస్మార్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, దశరథ,బి స్మార్ట్ మండల అధ్యక్షులు, వివిధ పాఠశాల కరస్పాండెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు 05(ఐదోవ) వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రజల మనిషి రాజన్న

**, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రాంత ప్రజల అవసరాలు సౌకర్యం కోసం చౌటుప్పలలో మున్సిఫ్ కోర్ట్ ఏర్పాటులో ప్రారంభంలో వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఉన్నతాధికారులను ఒప్పించి మున్సిపల్ నిధులుతో పాటు వ్యక్తిగత ఏర్పాట్లు చేసిన ప్రజల మనిషి మన వెన్ రెడ్డి రాజన్న.నేటికి కోర్ట్ ప్రారంభమయి 5 ఏళు ౣ పూర్తయిన సందర్భంగా న్యాయవాదులు పరిధిలోని ప్రజలకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# రమేష్ ఆసుపత్రిలో మైలవరపు శివానంద కుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



**, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
గుంటూరు నగరంలోని రమేష్ హాస్పిటల్‌లో స్వల్ప అస్వస్థతతో చేరి చికిత్స పొందుతున్న చిలకలూరిపేట విద్యా సంఘం సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మైలవరపు శివానంద కుమార్‌ను మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీ మైలవరపు కృష్ణతేజ (ఐఏఎస్) తండ్రి అయిన శివానంద కుమార్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. స్వయంగా ఆసుపత్రికి వెళ్లిన ప్రత్తిపాటి పుల్లారావు.. ఆయన యోగక్షేమాలపై ఆరా తీసి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

# పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం

**, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
వేదం పాఠశాల లోకేశ్వరంలో ఈరోజు పూర్వ విద్యార్థుల విజయాలను అభినందిస్తూ ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
పాఠశాలలో విద్యనభ్యసించిన సిబ్బుల సాయి కిరణ్ మరియు దర్శనం సుప్రజ లు పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.
అదేవిధంగా, అర్ష నవ్యశ్రీ ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్య విద్యలో అడుగుపెట్టిన సందర్భంగా ఆమెను కూడా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.
వీరు గతంలో శ్రీ శారదా విద్యానికేతన్లో విద్యనభ్యసించి, నేడు తమ ప్రతిభతో ఉన్నత విజయాలను సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం




వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దడిగే రమేష్ సర్, కరస్పాండెంట్ దోడొల్ల మల్లేష్ సర్ మరియు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను సత్కరించి, వారి భవిష్యత్ ప్రయాణం మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

# శంకుస్థాపనలకే పరిమితమైన సీసీ రోడ్డు పనులు ప్రశాంతపురి తండా-2 లో ప్రజల ఆగ్రహం

**, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామ పంచాయతీ తండా –2 లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని, నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడంపై తండావాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్ఆర్ జిఎస్ ) కింద రూ. 5.00 లక్షల అంచనా వ్యయంతో ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి 2024 ఫిబ్రవరి 19న అప్పటి ముఖ్యఅతిధి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారు మరియు ఇతర ప్రజాప్రతినిధులు కలిసి శంకుస్థాపన చేశారు. అయితే, ఆర్భాటంగా ప్లాక్ ఆవిష్కరించడం తప్ప ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
రోడ్డు నిర్మాణ పనులు చేపడతారని ఆశగా ఎదురుచూసిన తండా ప్రజలకు నిరాశే మిగిలింది. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్పందించి, వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# సమగ్ర, విస్తృత స్థాయి సర్క్యులర్ ఎకానమీ పరిష్కారాలను వేగవంతం చేయాలని పిలుపుతో గాంధీనగర్‌లో ముగిసిన వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరం--2026

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
సర్క్యులర్ ఎకానమీకి సంబంధించిన అన్ని అంశాలపై రెండు రోజులపాటు విస్తృత చర్చలు జరిపిన వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరం--2026 (ఔజజుఖీ--2026) గుజరాత్‌లోని గాంధీనగర్‌లో బుధవారం ముగిసింది. ఈ సదస్సుకు 60కిపైగా దేశాల నుంచి సుమారు 2,700 మంది ప్రతినిధులు, 260 మంది వక్తలు హాజరయ్యారు. ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, పరిశ్రమలు, స్టార్టప్‌లు, విద్యా సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.
ముగింపు కార్యక్రమానికి గుజరాత్ ప్రభుత్వ అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పు, రవాణా శాఖ సహాయ మంత్రి ప్రవీణ్‌భాయ్ మాలి, ఫిన్లాండ్ వాతావరణ, పర్యావరణ శాఖ కేబినెట్ మంత్రి సారి ముల్తాలా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ూఖు=ూ అధ్యక్షుడు అట్టే జాస్కెలైనెన్తో పాటు కేంద్ర, గుజరాత్ ప్రభుత్వాలకు చెందిన సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఔజజుఖీ--2026 ముఖ్యాంశాలతో రూపొందించిన ప్రత్యేక చిత్రాన్ని ప్రదర్శించడంతో పాటు ఈకోమార్క్ లోగోను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ప్రవీణ్‌భాయ్ మాలి మాట్లాడుతూ, రెండు రోజులపాటు విభిన్న అంశాలపై అర్థవంతమైన చర్చలు నిర్వహించినందుకు ప్రతినిధులను అభినందించారు. సర్క్యులర్ పరిష్కారాల కోసం క్షేత్రస్థాయిలో ఏర్పడే భాగస్వామ్యాలే ఈ సదస్సు అసలైన ఫలితమని పేర్కొన్నారు. సంకల్పాలకే పరిమితం కాకుండా వాటిని కార్యాచరణగా మార్చేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.
సర్క్యులర్ ఎకానమీ కేవలం పర్యావరణ అంశం మాత్రమే కాదని, అది ఒక ఆర్థిక అవకాశం, సామాజిక బాధ్యత, రోజువారీ జీవన విధానం, భావితరాలకు స్థిరమైన భవిష్యత్తును అందించే మార్గం అని మంత్రి పేర్కొన్నారు.
ఫిన్లాండ్ మంత్రి సారి ముల్తాలా మాట్లాడుతూ ఔజజుఖీ--2026ను విజయవంతంగా నిర్వహించిన భారతదేశాన్ని అభినందించారు. భారత్ ఈ సదస్సుకు కేవలం ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు. సర్క్యులర్ ఎకానమీ పర్యావరణ సమస్య మాత్రమే కాకుండా ఆర్థిక, అభివృద్ధి అవకాశంగా మారిందని ఆమె పేర్కొన్నారు. సర్క్యులర్ ఎకానమీ ఇక భవిష్యత్తులో సాధ్యమయ్యే అంశం మాత్రమే కాదని, ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉందన్నారు. ఔజజుఖీ--2026లో సమగ్రత, పరివర్తనలో ప్రజల పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. ఆచరణాత్మక భాగస్వామ్యాలు, వ్యాపార సహకారాలు, ఆవిష్కరణలు, సర్క్యులర్ పరిష్కారాల్లో పెట్టుబడులపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఆలోచనలు పెట్టుబడులుగా మారాలని, విజయవంతమైన ఆవిష్కరణలను వేగంగా విస్తృత స్థాయికి తీసుకెళ్లాలని ఆమె సూచించారు.
ముగింపు సమావేశానికి నేపథ్యాన్ని వివరిస్తూ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (జూజదీ) చైర్మన్ డాక్టర్ అమన్‌దీప్ గార్గ్ మాట్లాడుతూ, రెండు రోజుల సదస్సులో నాలుగు ప్లీనరీ సమావేశాలు, 16 సమాంతర సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.
సర్క్యులర్ ఎకానమీకి సంబంధించిన ఆర్థిక, సాంకేతిక, సాంకేతిక విజ్ఞాన, సామాజిక, ఆర్థిక అంశాలపై చర్చలు జరిగాయని చెప్పారు. ఉపాధి, సమగ్రత, లింగ సమానత్వం, భవిష్యత్ సవాళ్లు, తగిన ఆర్థిక వనరుల అవసరం వంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలిపారు. సదస్సులో జరిగిన చర్చలను క్షేత్రస్థాయిలో సమిష్టిగా విజయవంతంగా అమలు చేయాలని అన్ని భాగస్వామ్య పక్షాలకు పిలుపునిచ్చారు.
దేశ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, వ్యాపార ఆవిష్కరణలు, పారిశ్రామిక వ్యూహాల ద్వారా సర్క్యులర్ ఎకానమీని ముందుకు తీసుకెళ్లడంలో భారతదేశ దృక్పథం, నాయకత్వాన్ని ప్లీనరీ సమావేశాలు ప్రతిబింబించాయని ఆయన పేర్కొన్నారు.
అనుకూల విధానాలు, ముడి పదార్థాల భద్రత, ఆవిష్కరణలు, వ్యవస్థాపకత, నైపుణ్యాభివృద్ధికి సమావేశాల్లో ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ఈ విస్తృత సూత్రాలను వివిధ వ్యర్థ ప్రవాహాలకు సంబంధించిన సమాంతర సమావేశాల ద్వారా ఆచరణాత్మక, రంగాలవారీ పరిష్కారాలుగా మలిచారని చెప్పారు.
సర్క్యులర్ పరిష్కారాలను విస్తరించడంలో నైపుణ్యాల పునరభివృద్ధి, డిజిటల్ సాంకేతికతలు, ఆర్థిక సహకారం, విలువ గొలుసు భాగస్వామ్యాలు, ప్రజల భాగస్వామ్యం కీలకమని సదస్సు స్పష్టం చేసినట్లు తెలిపారు.
ఫోరంతో పాటు నిర్వహించిన ప్రదర్శనలో 135 జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శనకర్తలు పాల్గొన్నారు. సర్క్యులర్ పరిష్కారాల క్షేత్రస్థాయి అమలు, ఎదురవుతున్న ఆచరణాత్మక సవాళ్లు, వాటి పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ ప్రదర్శన ప్రతిబింబించింది.
ఫోరంలో వెలువడిన ఆలోచనలను ఆచరణాత్మక మార్గాలుగా మలిచేందుకు వివిధ భాగస్వామ్య సంస్థలు సెప్టెంబర్ 17, 18 తేదీల్లో 80 యాక్సిలరేటర్ సెషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
సంస్థాగత సమన్వయం, సామర్థ్యాభివృద్ధి, అన్ని స్థాయిల నిర్ణయ ప్రక్రియల్లో సర్క్యులర్ సూత్రాలను సమగ్రంగా అనుసంధానించడం ద్వారా సమగ్ర, విస్తృత స్థాయి సర్క్యులర్ ఎకానమీ పరిష్కారాలను వేగవంతం చేయాలని ఫోరం పిలుపునిచ్చింది.
ముగింపు కార్యక్రమంలో ూఖు=ూ అంతర్జాతీయ కార్యక్రమాల డైరెక్టర్ క్రిస్టో లెహ్టోనెన్, ఔజజుఖీ--2027 నిర్వహణ బాధ్యతలను అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీకి అధికారికంగా అప్పగించడంతో కార్యక్రమం ముగిసింది.

# అక్షరమే ఆయుధం ప్రజా సమస్యల పట్ల కదులుతున్న కలం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో మంగళవారం రోజున ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది గత మూడు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ క్రమశిక్షణతో ప్రజా సమస్యల పట్ల వారి సమస్యలను అధికారులకు ప్రభుత్వానికి తెలిసే విధంగా వార్తలు రాస్తూ కలం యోధులు కలం కదుపుతున్నారు కానీ కొందరు పాత్రికేయులు ఎల్లో జర్నలిజం చేస్తూ పత్రిక సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని సంపత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు పదవులు శాశ్వతం కాదు ప్రజా సమస్యల పట్ల స్పందించాలని నిజాలను నిర్భయంగా రాయాలని ప్రెస్ క్లబ్ సభ్యులకు వివరించారు అదేవిధంగా మాదకద్రవ్యాల పట్ల యువత చెడు మార్గంలో వెళుతున్న రని వారిని మార్చడానికి మంచి కథనాలు రాయాలని ప్రెస్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు చిన్నా పెద్ద పత్రిక అంటూ విడదీస్తూ కొందరు పదవుల కోసం ఆశిస్తున్న వారికి ప్రజా సమస్యల పట్ల అవగాహన లేదని ఆయన



అన్నారు నాయకులు అధికారులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అలాంటి వారిని క్షమించేది లేదని అన్నారు కొందరు పాత్రికేయ మిత్రులు ఆత్మ విమర్శన చేసుకోవాలని ఆర్ ఎన్ ఐ సర్టిఫికెట్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి పత్రికలో వర్కింగ్ జర్నలిస్టుగా చేస్తున్న ప్రతివారు జర్నలిస్టులే అని గుర్తుంచుకోవాలని అన్నారు అధికారులు వర్కింగ్ జర్నలిస్టులను వారు పని చేస్తున్నటువంటి పత్రిక ఐడి కార్డులు మాత్రమే చూడాలని అక్రిడేషన్ ప్రామాణికం కాదని తెలిపారు అక్రిడేషన్ ప్రభుత్వ రాయితీలకు మాత్రమే అని గుర్తుంచుకోవాలని ప్రతి అధికారులకు తెలియజేశారు ఇలాంటి తప్పుడు సమాచారాన్ని



చేరవేస్తున్న కొందరి పైన ముఖ్యమంత్రితో మాట్లాడడానికి ఈ మాసంలో సమయము తీసుకున్నామని ఇట్టి సమస్యలపై చర్చించే విధంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలవడానికి సిద్ధంగా ఉన్నామని సమయం ఇచ్చిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా
సంపత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో పోతుల గాంధీ, రెడ్డి మల్ల సత్యనారాయణ, జనగామ రమేష్ ఏర్పుల నారాయణ సుధమల్ల తిరుపతి, మా రేపు భూశంకర్ పుల్లూరి సత్యం మాదాసుదేవరాజ్ రెడ్డి మల్ల నరసయ్య, పందుగబాబు తదితర సభ్యులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ వి గ్రామ కమిటీలు ఎంపిక శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలం







**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
ఆమడగూరు మండలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. మహాజన సోషల్ పార్టీ మండల అధ్యక్షులు యనమల గంగులప్ప ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేశాము ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ వ్యవస్థాపకులుపద్మశ్రీ అవార్డు పొందిన మందకృష్ణమాదిగఆదేశాలమేరకేఆమడగూరుమండల ంలోనిలోకాస్ పల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లోకేష్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మరిమేకల నాగేంద్ర కార్యవర్గ సభ్యులు 18 మందితో ఏర్పాటు చేశాము మహాజన సోషలిస్టుపార్టీ ఎంఎస్పి లోకేష్ పల్లిగ్రామ కమిటీ అధ్యక్షులు మర్రిమేకల ఆదినారాయణ 18 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కమిటీలు ఏర్పాటు చేశాము అదేవిధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దూదరగుట్టపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మర్రి మేకల నరసింహులుమహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్పి మర్రిమేకల లక్ష్మీనారాయణ 18 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది
పూలికుంటపల్లి మహాజన సోషలిస్ట్ పార్టీ పూలికుంట దొడ్డప్ప 18 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా కమిటీలు ఏర్పాటు చేశాము ఈ సందర్భంగా మండల ఎం ఎస్ పి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు గంగులప్ప మాట్లాడుతూడాక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో ముందుకెళ్లాలిజాతీయ నాయకులు పద్మశ్రీ అవార్డు పొందిన మందకృష్ణ మాదిగ ఆదేశాలు ప్రకారం మనమందరము తూచా తప్పకుండా పాటించాలి మాదిగ జాతి కోసం ఏ సమస్యలు వచ్చిన పరిష్కారం చేయాలి డప్పు కళాకారులు చర్మ కళాకారులు పెన్షన్లు 40 సంవత్సరాలు పైన ఉన్న అర్హతలు ఉన్న అందరికీ పెన్షన్లు దరఖాస్తులు అప్లై చేయాలనీ పలు సూచనలుసలహాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాదిగ కుల బాంధవులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలను అరికట్టండికలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన షణ్ముగం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలను అరికట్టాలని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముగం అన్నమయ్య జిల్లా బీసీ సంక్షేమ అధ్యక్షుడు రెడ్డప్ప, కార్యదర్శి సుబ్రహ్మణ్యం తో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందించి జిల్లాలోని అన్ని తహసీల్దార్లకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే సమయంలో నిశితంగా పరిశీలించి సర్టిఫికెట్లు జారీ చేయాలని రాతపూర్వక ఆదేశాలు పంపాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కల్పించిన రిజర్వేషన్లను బీసీ వర్గాలకు పూర్తిస్థాయిలో అందనివ్వకుండా కొన్ని కులాలు దుర్వినియోగం చేస్తున్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, తహసీల్దార్లు, గ్రామ రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. చిత్తూరు జిల్లాలో పెరిక వడబలిజ, కృష్ణబలిజ, సూర్యబలిజ, పెరిక, ఒక్కలిగార తదితర కులాలు లేకపోయినప్పటికీ కొంతమంది కుల సంఘాల నాయకుల వద్ద కుల ధ్రువీకరణ పత్రాలు పొంది, తహసీల్దార్ల వద్ద ఈడిగలుగా, పెరికలుగా, దాసరి కులాలకు చెందిన వ్యక్తులుగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో బీసీ సర్టిఫికెట్లు పొందుతున్నారని ఆరోపించారు. అలాగే రాజులు అగ్నికుల క్షత్రియులుగా, రెడ్లు వన్నెకాపులుగా, వకిలగరు కర్ణాటక పల్లెకాపులుగా, పల్లెకాపులు రెడ్లుగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు



పొంది ఇప్పటివరకు విద్యా, ఉద్యోగ రంగాల్లో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇలాంటి బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన బీసీలకు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం ,సెప్టెంబర్,17, 2026

www.trinetnews.com

# మహాగణపతికిప్రత్యేకపూజలు.





బి బి జె హెచ్ పి ఎస్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**

నర్సింగయ్య పల్లి గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బి బి జె హెచ్ పి ఎస్ యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన మహాగణపతి కమిటీ సభ్యుల దర్శనం చేసుకున్నారు

ఈ సందర్భంగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, గ్రామాలుపట్టణాలు సుభిక్షంగా ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. అనంతరం గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తున్న బి బి జె హెచ్ పి ఎస్ యూత్ కమిటీ సభ్యులను గ్రామస్తులు పెద్దలు అభినందించారు.

ఈ కార్యక్రమంలో బి జె హెచ్ పి ఎస్ యూత్ కమిటీ సభ్యులుగగనం విక్రమ్ మిర్యాల నరసింహ పలుస లోకేష్ గౌడ్ గొప్పుల వెంకటేష్ మోత శివాజీమరియుతదితరులున్నారు. ఈ కార్యక్రమంలో

బి జె హెచ్ పి ఎస్ యూత్ కమిటీ సభ్యులుగగనం విక్రమ్ మిర్యాల నరసింహ పలుస లోకేష్ గౌడ్ గొప్పుల వెంకటేష్ మోత శివాజీ మరియు తదితరులున్నారు.

# మోదీ పుట్టినరోజున మునికూడలి ఘాట్ నందు దీపోత్సవం : నీరుకొండ వీరన్న చౌదరి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రేపు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పవిత్ర గోదావరి తీరంలోని మునికూడలి ఘాట్ వద్ద దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ పిలుపుమేరకు “సేవా సంకల్ప్ అభియాన్“ పేరిట మోదీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా ఒక ‘ఆశీర్వాద దీపం‘ వెలిగించాలని పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా కూటమి నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వీరన్న చౌదరి కోరారు.

# మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే ఆళ్ల నాని మృతి పట్ల ఏలూరు ఎం.ఎల్.ఏ బడేటిరాధాకృష్ణయ్య(చంటన్న) సంతాపం.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**



ఏలూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆళ్ల నాని (ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్) గారు కన్నుమూయడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని జనసేన నాయకులు శ్రీ నారా శేషు ఒక ప్రకటనలో తెలిపారు.

1969 డిసెంబర్ 30న జన్మించిన ఆళ్ల నాని ప్రజా జీవితంలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రజా సేవలో తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన మృతి ఏలూరు ప్రజలకు, రాజకీయ వర్గాలకు తీరని లోటని అన్నారు.ఆళ్ల నాని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# మాచర్లలో భక్తి సందడి మండపాలు దగ్గర యాగంటి పూజ కార్యక్రమాలు .

**- వినాయకుడి ఆశీస్సులతో మాచర్ల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**
**- కుటుంబ సమేతంగా విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన యాగంటి మల్లికార్జున రావు**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**



మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు కుటుంబ సమేతంగా పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన యాగంటి.. మాచర్ల నియోజకవర్గ ప్రజలందరికీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు...వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలే కాకుండా.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చే ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. మాచర్లలో భక్తి, సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.. మండపాల వద్ద స్థానికులతో, యువతతో, ఉత్సవ కమిటీ సభ్యులతో ఆత్మీయంగా మమేకమైన యాగంటి మల్లికార్జున రావుకు నిర్వాహకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. మాచర్ల ప్రజలతో మమేకమవుతూ.. ప్రజా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా యాగంటి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ, యాగంటి ప్రతాప్, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్ రెడ్డి, చెన్న, బొట్టు కోటేశ్వరరావు, కృష్ణ, స్వామి, కొండలు, వెంకటేష్, శివ, శ్రీను,తదితరులతో పాటు స్వామివారి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

“ వినాయకుడి ఆశీస్సులు.. మాచర్ల ప్రజల సంక్షేమమే లక్ష్యం!”

# బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన మోడల్ స్కూల్ వృత్తి విద్య విద్యార్థులు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**

రాయచోటిలోని పి.ఎం.శ్రీ ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలకు చెందిన ఐటి – ఐటిఈఎస్ వృత్తి విద్యా విద్యార్థులు స్థానిక బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, వివిధ వృత్తి విద్యా కోర్సుల ప్రాముఖ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు వివిధ ప్రయోగశాలలను, వర్క్‌షాపులను సందర్శించి, ప్రాజెక్టుల తయారీ విధానంపై అవగాహన పెంచుకున్నారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు వృత్తి విద్యలో ఉన్న అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు. ఈ సందర్శన తమకు ఎంతో ఉపయోగపడిందని, సాంకేతిక అంశాలపై కొత్త విషయాలు తెలుసుకున్నామని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఐటి – ఐటిఈఎస్ వృత్తి విద్యా బోధకులు లోకేశ్ మరియు తుమ్మలప్ప, కళాశాల చైర్మన్ భాస్కర్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పేటలో ‘మండలనేని’ మార్క్.. గణనాథుని మండపాల్లో చరణ్ తేజ విస్తృత పర్యటన

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**

చిలకలూరిపేట రాజకీయ ముఖచిత్రంపై, ముఖ్యంగా యువతలో జనసేన పార్టీ తరఫున సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ప్రస్తుత వినాయక చవితి పర్వదిన మహోత్సవాలు అందుకు వేదికగా మారాయి. జనసేన నియోజకవర్గ యువ నాయకుడు, ప్రదాత మండలనేని చరణ్ తేజ చేపట్టిన వినాయక మండపాల పర్యటన.. పట్టణంలో రాజకీయ, ఆధ్యాత్మిక సందడిని రెట్టింపు చేసింది. నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్‌తో కలిసి ఆయన చేసిన పర్యటనకు అనూహ్య స్పందన లభించింది.

**వాడవాడలా ఆత్మీయ స్వాగతం.. విశేష పూజలు**

చిలకలూరిపేట పట్టణంలోని పలు కీలక ప్రాంతాలలో మండలనేని పర్యటన ఉత్సాహభరితంగా సాగింది. 2, 17, 18, 25, 26 వార్డులతో పాటు పోలిరెడ్డిపాలెం, ఎన్టీఆర్ కాలనీ, ఆర్‌వీఎస్‌సీవీ హైస్కూల్, స్కూల్ రోడ్, పాటిమీద, జాగుపాలెం, బొందిలిపాలెం, వడ్డెర బజార్, తూర్పు బజారు, బ్రహ్మంగారి గుడి సెంటర్,తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్దకు చరణ్ తేజ విచ్చేయగా, నిర్వాహకులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ప్రతీ మండపం వద్ద విఘ్నేశ్వరునికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. స్థానికులు సైతం ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించడం ఆయన ఎదుగుతున్న గ్రాఫ్‌కు నిదర్శనంగా నిలిచింది.



**యువతలో వెల్లివిరిసిన నూతనోత్సాహం**

చరణ్ తేజ పర్యటన కేవలం ఆధ్యాత్మికానికే పరిమితం కాలేదు, స్థానిక జనసేన శ్రేణుల్లో నయా జోష్ నింపింది. ఆయన అడుగుపెట్టిన ప్రతిచోటా యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి జనసేన నినాదాలతో హోరెత్తించారు. క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తలు, యువతతో ఆయన మమేకమైన తీరు పార్టీ శ్రేణుల్లో సరికొత్త భరోసాను, ఉత్సాహాన్ని కల్పించింది.

**సమాజంలో ఆధ్యాత్మిక స్ఫూర్తి పెరగాలి: చరణ్ తేజ**

ఈ సందర్భంగా మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పండుగల ద్వారా సామాజిక ఐక్యత, ఆధ్యాత్మిక స్ఫూర్తి సమాజంలో మరింతగా పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక పర్యటనలో చరణ్ తేజ వెంట జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పట్టణ అధ్యక్షులు మునీర్ హసన్, యాడ్ డైరెక్టర్ ఆముదాల లీల కిషోర్, పొనుగుబాటి పరమేశ్వరి, ఆమె బృంద సభ్యులు, వీర మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని మండలనేని పర్యటనను విజయవంతం చేశారు.

# నసర్లపల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు ౩20 లక్షల పరిహారం ఇవ్వాలి

**-భూమి కోల్పోయే ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇళ్ల స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలి**
**-ధరణిపతి రమణారావు**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**

**చింతపల్లి, నల్గొండ జిల్లా:**

డిండి ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న నసర్లపల్లి ప్రాజెక్టు కోసం చింతపల్లి మండలంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించాలని బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు తమ విలువైన వ్యవసాయ భూములను త్యాగం చేస్తున్నారని, భూమినే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న రైతు కుటుంబాలకు భూమి కోల్పోయిన తర్వాత భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదుకోవాలని ఆయన అన్నారు. **రైతుల ప్రధాన డిమాండ్లు**

9 భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు కనీసం ౩20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.

9 భూమి కోల్పోయే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం లేదా శాశ్వత ఉపాధి కల్పించాలి.

9 భూమి కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలం కేటాయించడమే కాకుండా, ప్రభుత్వమే పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి.

9 పంటలు, చెట్లు, బోర్లు, బావులు, వ్యవసాయ పరికరాలు తదితరాలకు ప్రత్యేక పరిహారం చెల్లించాలి.

9 నిర్వాసిత కుటుంబాలకు రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలతో కూడిన పునరావాస కాలనీ ఏర్పాటు చేయాలి.

9 చిన్న, సన్నకారు రైతులు మరియు వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు ప్రత్యేక పునరావాసజీవనోపాధి ప్యాకేజీ ప్రకటించాలి.

9 రైతులకు పూర్తి పరిహారం చెల్లించిన తర్వాతే భూముల స్వాధీనం ప్రక్రియ చేపట్టాలి.

9 భూముల విలువ నిర్ణయంలో ప్రస్తుత మార్కెట్ విలువతో పాటు భవిష్యత్‌లో రైతులు కోల్పోయే ఆదాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

“రైతుల త్యాగాలతోనే ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు. కానీ అభివృద్ధి పేరుతో రైతులు తమ భూములు, ఇళ్లు కోల్పోయి అన్యాయానికి గురికాకూడదు. భూమి తీసుకుంటే తగిన పరిహారం ఇవ్వడంతో పాటు, రైతు కుటుంబానికి ఇల్లు, ఉద్యోగం, జీవనోపాధి భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యత” అని ధరణిపతి రమణారావు అన్నారు.



నాసర్లపల్లి ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులందరితో ప్రభుత్వం వెంటనే సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు తెలుసుకుని ౩20 లక్షల ఎకరా పరిహారం, ఉద్యోగం, ఇళ్ల స్థలం మరియు ప్రభుత్వమే నిర్మించి ఇచ్చే పక్కా ఇల్లు వంటి డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ కిసాన్ మోర్చా వారి తరఫున పోరాటం కొనసాగిస్తుంది అని బిజెపి మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణిపతి రమణారావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పాలనలో కనుమరుగైన గిరిజన సంక్షేమం

**- గిరిజనుల ఆత్మగౌరవానికి అండగా నాటి కేసీఆర్ పాలన**
**- తండాలకు గ్రామపంచాయతీ హోదా, 10% రిజర్వేషన్ పెంపు**
**- తండాల రూపురేఖలు మార్చి గిరిజనులకు కొత్త రాజకీయ గుర్తింపు ఇచ్చిన ఘనుడు కేసీఆర్**
**- కల్వకుర్తి బీఆర్ఎస్ ఇంచార్జ్ జైపాల్ యాదవ్**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**



బీఆర్ఎస్ పరిపాలనలో గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, గిరిజనులను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి వైపు ముందుకు నడిపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కల్వకుర్తి ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు అందించిన రాజకీయ, ఆర్థిక సంక్షేమ ఫలాలను గురించి వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా గిరిజనుల జనాభా ఆధారంగా 17/9/2022 రోజున ఉద్యోగ,ఉపాధి మరియు రాజకీయ అంశాలలో 6 శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్ ను 10% శాతానికి పెంచి గిరిజనుల మనసులను గెలిచారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా3146తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి ప్రతి పంచాయతీకి 20 లక్షల రూపాయల గ్రామపంచాయతీ బిల్డింగును, మౌలిక వసతులైన సిసి రోడ్లు, వీధిలైట్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు ప్రత్యేక నిధులు మరియు మిషన్ భగీరథ ద్వారా ఉచిత నాణ్యమైన మంచినీరు అందించిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ఎస్టి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల మరియు బాలుర పాఠశాలలు మరియు కాలేజీలు ఏర్పాటు చేసినట్లు, ప్రతి మండలానికి ఒక కస్తూర్బా పాఠశాల మరియు కాలేజీ, ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి గిరిజనులు విద్యలో ముందుండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సేవాలాల్ జయంతిని సెలవు దినముగా ప్రకటించతోపాటు అధికారికంగా సేవాలాల్ జయంతిని నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు గుర్తుచేశారు. కల్వకుర్తినియోజకవర్గంకల్వకుర్తి,వెల్దండ ,ఆమనగల్,కడ్తాల్,తలకొండపల్లి,మాడుగుల మండలాలలో కోట్ల రూపాయల వ్యయంతో గిరిజన భవనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గిరిజన విద్యార్థులకు ప్రీ,పోస్ట్ మెట్రిక్యులేషన్స్ స్కాలర్షిప్స్ సుమారు 2091 కోట్ల రూపాయలు అందించినట్లు తెలియజేశారు. దీనితో పాటుగా విదేశీ విద్య కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు సుమారు 35.19 కోట్లు అందించినట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షల మంది గిరిజనులకు చేయూతను అందించినట్లు తెలియజేశారు. అదేవిధంగా గిరిజన సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్, ఎస్సీ, ఎస్టీలకు 90% సబ్సిడీతో అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు కూడా అందించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 301 గిరిజన ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2017 సంవత్సరంలో కెసిఆర్ నాయకత్వంలో ఎస్టి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ యాక్ట్ – 2017 ద్వారా 2017 నుండి 2024 వరకు 33,169.77 కోట్ల నిధులను బడ్జెట్లో కేటాయించి గిరిజనుల సంక్షేమానికి,అభివృద్ధికి దారులు వేసినట్లు తెలిపారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ హాయంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి వైపు ప్రయాణం చేసిన గిరిజనుల పట్ల నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పడి 33 నెలలు అవుతున్న ఎన్నికలలో గిరిజనుల సంక్షేమానికి ఇచ్చిన ఏ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ౹ు తండాలలో 17వ తేదీన బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయజెసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ భాస్కర్ రావు, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,మాజీ జడ్పీటీసీలు విజితా రెడ్డి,దశరత్ నాయక్,బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ లక్ష్మీ నర్సింహ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్,శంకర్ యాదవ్,కంబాలపల్లిపరమేష్,జంగిలినిరంజన్,వైస్ఎం పీపీశంకర్నాయక్,ఆనంద్,సర్పంచులుశ్రీనునాయక్,( పియారామచందర్,రామచందర్ నాయక్,సేవ్య నాయక్,డాన్ శ్రీను నాయక్ నాయకులు గోపాల్ నాయక్,పంత్యా నాయక్,కోట శ్రీను,జగన్,సైదులు,రామకృష్ణ,కొట్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి యాగంటి ప్రత్యేక పూజలు

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**
పట్టణంలోని పలు వార్డులలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు కుటుంబ సమేతంగా పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలే కాకుండా ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చే ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. ప్రజల్లో భక్తి, సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు, యువతతో ఆయన ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, స్థానికులు యాగంటికి స్వాగతం పలికారు.కార్యక్రమంలో శివ, యాగంటి ప్రతాప్, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్‌రెడ్డి, చెన్న, బొట్టు కోటేశ్వరరావు, జానీ భాష, బత్తుల చెన్న, కృష్ణ, స్వామి, కొండలు, వెంకటేష్, శ్రీను తదితరులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వే (డిసిఎస్) సమగ్ర సమాచారం


**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**
వేల్పూర్ మండలం వేల్పూర్ గ్రామంలో 15-09-2026 రోజున వాన కాలంలో(ఖరీఫ్) సీజన్ లో రైతులు సాగు చేసిన పంట వివరాలను క్షేత్రస్థాయిలో వాలంటర్లు చేస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే (డిసి ఎస్) మండల వ్యవసాయ అధికారి బి.రాజు పరిశీలించడం జరిగినది. వేల్పూర్ మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో 17 వాలంటర్స్ తో డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంట వివరాలను క్షేత్రస్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని సూచించడం జరిగినది. అన్ని గ్రామాల రైతులందరూ వానాకాలంలో సాగుచేసిన పంట వివరాలను తప్పకుండా సర్వే చేస్తున్న వాలంటర్స్ కు అందించి క్షేత్రస్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలని సూచించడం జరిగినది. పంట వివరాలను 100% ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని ఆన్లైన్లో నమోదైన పంట వివరాలు నమోదు ఆధారంగానే కొనుగోలు కేంద్రాల్లో పంట



ఉత్పత్తులను అమ్ముకోవడం జరుగుతుందని కావున రైతులందరూ తప్పకుండా వాలంటరీస్ ద్వారా పంటను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించడం జరిగినది. ఏదైనా సమాచారం కోసం వ్యవసాయ శాఖ ఏఈఓ లను సంప్రదించవచ్చును పంట వివరాలను ఈనెల 30వ తేదీ వరకు నమోదు చేసుకోవలేను. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజేశ్వర్, వాలెంటర్ హరీష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వేల్పూర్: వాడవాడల్లో బొజ్జ గణపయ్య సందడి





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**
వేల్పూర్ మండలం లోని గ్రామాలలో వినాయకుడు ఉత్సవాలు మొదలయ్యా యి ఆదిదేవుడు, లంబోదరుడు, గణపయ్య, గణేషుడు.. ఇలా అనేక పేర్లతో తీరొక రూపాలతో భక్తకోటికి ఎదురయ్యే విఘ్నలను తొలగించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు డోలు సన్నాయి, లతో బ్యాండ్, డప్పులతో ఘనంగా మొదలయ్యాయి. ఆదిదేవుడైనటువంటి గణపయ్య పిల్లలకు ఎంతో ప్రేమ గల దేవుడు. ఆయన పండగ వచ్చిందంటే పిల్లలకు పెద్దలకుఎంతో ఆడంబరంగా అంగరంగ వైభవంగా గణపయ్య పండగ జరుపుతారు. షెడ్లు వేసి వాటికి డెకరేషన్ చేసి అద్భుతంగా అలంకరణ చేస్తారు. ఈ తొమ్మిది రోజులు కూడా ఒక్కొక్క రోజు ఒక్కొ రకముగా నైవేద్యము చూపిస్తారు. గణపయ్యకు ఈ తొమ్మిది రోజులు కూడా కొందరు ఉపవాసాలతో కండువాలు వేసుకొని ఆ



గణపయ్య నిష్టగా కొలుస్తూ అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా అన్ని వింత రూపాలలో గణనాథుడు దర్శనమిచ్చాడు.

# గిరిజనులకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.



**-మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి**
**-మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్**
**-కేతావత్ భీల్యా నాయక్**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**
తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసన సభ్యులు శ్రీ జగదీశ్వర్ రెడ్డి అన్నారు నేడు దేవరకొండ నియోజకవర్గం లో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి అధ్యక్షతన వారి నివాసం లో ఏర్పాటు చేసిన గిరిజనుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు పెద్దపీట వేసింది కెసిఆర్ అని .



గిరిజనులకు 6 నుంచి 10 శాతం రిజర్వేషన్లు పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు .500 గల జనాభా కలిగిన తండాలను గుర్తించి గ్రామ పంచాయితీలుగా మార్చి గిరిజనులకు వారి తండాలలో వారే పరిపాలన చేసుకునేటట్లు గ్రామ పంచాయతీలు గా చేసి వారికి రాజకీయాల్లో గుర్తింపు తెచ్చేలా చేసింది తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని అన్నారు . గిరిజనులు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండాలని 17వ తేదిన అన్ని తండాలలో మన భాపు కేసిఆర్ గారికి పాలాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఎంపీటీసీలు మాజీ ఎంపీపీలు మండల పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కీసరలో అక్రమ నిర్మాణాల జోరు..

## అధికారుల మౌనం ఎందుకో!

**- ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా పట్టించుకోని టౌన్ ప్లానింగ్ విభాగం?**
**- ఔట్‌సోర్సింగ్ సిబ్బంది హవాపై స్థానికుల తీవ్ర ఆరోపణలు**
**- అక్రమ కట్టడాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని ఆవేదన**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**
కీసర సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు అడ్డూఅదుపు లేకుండా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా "చూస్తాం.. నోటీసులు ఇచ్చాం.. చర్యలు తీసుకుంటాం" అనే సమాధానాలకే అధికారులు పరిమితమవుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.

కీసర, దమ్మాయిగూడ డివిజన్ల పరిధిలో అనుమతులు లేని నిర్మాణాలు, అక్రమ షెడ్లు వెలుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా దమ్మాయిగూడ డివిజన్‌లోని ఎస్‌ఎంహెచ్ కుటీర్ ప్రాంతంలో పాత భవనంపై భారీ షెడ్డు నిర్మాణం జరుగుతున్న వ్యవహారం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోందని వారు పేర్కొంటున్నారు.

**మేఘనపై స్థానికుల అనుమానాలు..**
టౌన్ ప్లానింగ్ అధికారిణి మేఘన తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. ఆమె బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ నిర్మాణాలు పెరిగాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అయితే అక్రమ నిర్మాణాలను తాను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత అధికారిణి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆరోపణల్లో వాస్తవమెంత? అధికారుల నిర్లక్ష్యమా? లేక సిబ్బంది









స్థాయిలో జరుగుతున్న వ్యవహారాలా? అన్నది ఉన్నతాధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

**చైన్‌మెన్లపై కూడా ఆరోపణలు**
కింది స్థాయి సిబ్బంది, చైన్‌మెన్లు నిర్మాణదారులతో కుమ్మక్కవుతున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ కొరవడటంతో అక్రమ నిర్మాణదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. నిర్మాణదారుల నుంచి మామూళు తీసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నప్పటికీ, వీటిపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**ఉన్నతాధికారులు స్పందించాల్సిన సమయం ఇదే!**
కీసర సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, జారీ చేసిన నోటీసులు, వాటి ప్రస్తుత పరిస్థితి, నిర్మాణాలకు ఉన్న అనుమతులు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని


COMPLAINT

Date: 29.08.2026

To,
The Deputy Commissioner,
Keesara circle,
Malkajgiri Municipal Corporation (MMC),
Hyderabad, Telangana.

**Subject: Complaint on Illegal Commercial Shed Construction – beside SMH Kuteer, Kundanpally Village**

Respected Sir/Madam,

I am filing this complaint to bring to your urgent notice an unauthorized commercial construction taking place at:
Beside. SMH Kuteer, Kundanpally Village, Keesara, Telangana.

**The violations are as follows:**

- A commercial shed has been constructed in a residential colony, which is strictly against zoning regulations.
- One shed is attached to an old building above, and another has been constructed beside the building, clearly intended for commercial activity.
- This misuse of residential property for commercial purposes is causing public nuisance, safety hazards, and disturbance to residents.

Such illegal activity undermines civic order and emboldens further encroachments if left unchecked.

**I request the authorities to:**

- Conduct an immediate inspection of the site.
- Issue a stop-work notice and prevent further illegal activity.
- Initiate strict penal action against the violators.
- Ensure demolition/removal of the unauthorized commercial sheds to restore the residential character of the colony.

H.M.C. INWARD

స్థానికులు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాల వెనుక ఎవరి పాత్ర ఉన్నా బయటపెట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగితే దానికి బాధ్యులను గుర్తించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రవీందర్ కుటుంబాన్నికిఅండగా ఉంటా

## కష్టకాలంలో అధైర్యపడొద్దు.. అన్ని విధాలా సహకరిస్తా: మంత్రి పొన్నం ప్రభాకర్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**
చిగురుమామిడి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ కుటుంబాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ పరామర్శించి ఓదార్చారు. రవీందర్ మృతిపట్ల మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రవీందర్ మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. రవీందర్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి, చిగురుమామిడి ప్రాంత ప్రజలకు ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. విషాద సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. "అధైర్యపడొద్దు.. కష్టకాలంలో మీకు అండగా ఉంటాను. రవీందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సహకారం



అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. **మంత్రి పరామర్శతో రవీందర్ కుటుంబ సభ్యులు కొంత ఊరట పొందారు.** ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు అందే సురేష్, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మర్కా రాజ్ కుమార్, డీసీసీ కార్యదర్శి సాంబారీ బాబు, మాజీ డీసీసీ అధికార ప్రతినిధి అయిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు వంగర మల్లేశం, సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్, గోగూరు లక్ష్మి మురహరారెడ్డి, చింతపుల



నరేందర్, PACS డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, బెజ్జంకి భాగ్య, మర్రి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గజ్జెల రాములు, పుదరి వేణు, కూనచుల మహేందర్, వంగ కనకయ్య, పూల లచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చీల లక్ష్మారెడ్డి, వడియాల రవీందర్ రెడ్డి, పచ్చిమట్ల జగన్, జిల్లాల భగవాన్ ప్రసాద్, బోయిని వంశీకృష్ణ, దోబ్బల బాబు, చెల్పూరి విష్ణుమచారి, గుడిసె అర్జున్, పచ్చిమట్ల అజయ్, సిరవేణి సంపత్, గద్దం అనిల్, కవ్వంపెల్లి సంజీవ్, దోమ తిరుపతిరెడ్డి, చెరుకు సమ్మయ్య, బాలకృష్ణ చారి, కొలిపాక వేణు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకులాన్ని కొనసాగించాలి

**- దళిత బిడ్డల విద్యకు -అడ్డంకులు సృష్టించొద్దు**
**- వైసిపి ఇంటలెక్చువల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సుబ్రహ్మణ్యం రెడ్డి**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:**
గూడూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోటలో ఎన్నో సంవత్సరాలుగా దళిత, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందిస్తూ ఆశాజ్యోతిగా నిలిచిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను కొనసాగించాలని వైఎస్సార్సీపి ఇంటలెక్చువల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి సుబ్రహ్మణ్యం రెడ్డి డిమాండ్ చేశారు.

మాజీ మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కోటలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ గురుకుల పాఠశాల ద్వారా పరిసర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది పేద కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసించారని వారు గుర్తుచేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ఈ గురుకులం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు.

అలాంటి విద్యాసంస్థను ఎత్తివేయడం వల్ల ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని దళిత, పేద విద్యార్థులు



తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి దూరం పెరగడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడితే పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని తెలిపారు.

కూటమి ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నప్పటికీ, దళిత విద్యార్థులకు ఉపయోగపడుతున్న గురుకుల పాఠశాలను ఎత్తివేయడం అందుకు విరుద్ధంగా ఉందని సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. దళిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతున్నారు.

**-ఎమ్మెల్యే స్పందించాలి ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గంమైన**
గూడూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు. ఎస్సీ నియోజకవర్గంగా ఉన్న గూడూరులో దళిత విద్యార్థుల విద్యకు సంబంధించిన సమస్యను ఎమ్మెల్యే చొరవ తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

కోటలోనే అంబేద్కర్ గురుకుల పాఠశాలను కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులకు మెరుగైన విద్యా, వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

"దళిత బిడ్డల చదువులు ఆగకూడదు.. కోటలోనే అంబేద్కర్ గురుకులం కొనసాగాలి" అనే డిమాండ్‌తో ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలి.

# రమేష్ ఆసుపత్రిలో మైలవరపు శివానంద కుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:



గుంటూరు నగరంలోని రమేష్ హాస్పిటల్‌లో స్వల్ప అస్వస్థతతో చేరి చికిత్స పొందుతున్న చిలకలూరిపేట విద్యా సంఘం సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మైలవరపు శివానంద కుమార్‌ను మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీ మైలవరపు కృష్ణతేజ (ఐఏఎస్) తండ్రి అయిన శివానంద కుమార్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. స్వయంగా ఆసుపత్రికి వెళ్లిన ప్రత్తిపాటి పుల్లారావు.. ఆయన యోగక్షేమాలపై ఆరా తీసి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

# పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

వేదం పాఠశాల లోకేశ్వరంలో ఈరోజు పూర్వ విద్యార్థుల విజయాలను అభినందిస్తూ ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాలలో విద్యనభ్యసించిన సిబ్బుల సాయి కిరణ్ మరియు దర్శనం సుప్రజ లు పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.

అదేవిధంగా, అర్ష నవ్యశ్రీ ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్య విద్యలో అడుగుపెట్టిన సందర్భంగా ఆమెను కూడా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

వీరు గతంలో శ్రీ శారదా విద్యానికేతన్లో విద్యనభ్యసించి, నేడు తమ ప్రతిభతో ఉన్నత విజయాలను సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం




చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దడిగే రమేష్ సర్, కరస్పాండెంట్ దోడొల్ల మల్లేష్ సర్ మరియు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను సత్కరించి, వారి భవిష్యత్ ప్రయాణం మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

# పేట మున్సిపల్ వార్డుల పునర్విభజనపై వైఎస్సార్సీపీ తీవ్ర అభ్యంతరం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

చిలకలూరిపేట మున్సిపాలిటీని 48 వార్డులుగా పునర్విభజిస్తూ అధికారులు రూపొందించిన ముసాయిదాపై వైఎస్సార్సీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వార్డుల విభజనలో జనాభా, ఓటర్ల సంఖ్యపరంగా భారీ అసమానతలు ఉన్నాయని పేర్కొంటూ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు సెప్టెంబర్ 15న మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు కు వినతిపత్రం సమర్పించారు. మొత్తం 1,01,398 జనాభా ఉన్న పట్టణంలో ప్రతి వార్డుకు సగటున 2,112 మంది ఉండాల్సి ఉండగా.. 35వ వార్డులో అత్యల్పంగా 1,700, 46వ వార్డులో అత్యధికంగా 2,495 మంది ఉండటం లోపభూయిష్టమని, ఏకంగా 795 మంది తేడా ఉండటం దారుణమని ఆరోపించారు. భౌగోళిక అనుసంధానం, సహజ సరిహద్దులను పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా విభజించారని విమర్శించారు. జనాభా వ్యత్యాసం ఎక్కువగా ఉన్న 8, 12, 16, 19, 35, 45, 46 వార్డులతో పాటు 20వ వార్డు ఓటర్ల లెక్కలను ప్రత్యేకంగా పునఃపరిశీలించాలన్నారు. చెల్లాచెదురుగా ఉన్న డోర్ నంబర్లను ఒకే ప్రాంతం కిందకు తీసుకువచ్చి, పాత-కొత్త వార్డుల మ్యాప్‌లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.

# శంకుస్థాపనలకే పరిమితమైన సీసీ రోడ్డు పనులు ప్రశాంతపురి తండా-2 లో ప్రజల ఆగ్రహం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:



చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామ పంచాయతీ తండా -2 లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని, నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడంపై తండావాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్ఆర్ జిఎస్ ) కింద రూ. 5.00 లక్షల అంచనా వ్యయంతో ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి 2024 ఫిబ్రవరి 19న అప్పటి ముఖ్యఅతిధి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారు మరియు ఇతర ప్రజాప్రతినిధులు కలిసి శంకుస్థాపన చేశారు. అయితే, ఆర్భాటంగా ప్లాక్ ఆవిష్కరించడం తప్ప ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు చేపడతారని ఆశగా ఎదురుచూసిన తండా ప్రజలకు నిరాశే మిగిలింది. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్పందించి, వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని వినతి పత్రం.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

సెప్టెంబర్ 17వ రోజును తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ యాదిరెడ్డి కి వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి , కౌకుట్ల చంద్రారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిలు బుద్ధవరం లక్ష్మి, గోనే శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, శ్యామ్ సుందర్ శర్మ, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్, జిల్లా నాయకులు రాగుల అశోక్ ముదిరాజ్ , ప్రభాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి కొలిచెలిమి కృష్ణ, ఏలూరి సత్యనారాయణ, నాగారం డివిజన్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, కీసర డివిజన్ ప్రధాన కార్యదర్శి నల్ల వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు,జంగారెడ్డి,మండల నాయకులు అన్నోజిగూడ మల్లారెడ్డి, తాళ్ళ మల్లేష్, తర్రే కృష్ణ యాదవ్, బోయినీ రాంబాబు, భాస్కర్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, నాగరాజు, జిన్నారం వేణు , మరియు వివిధ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ తరఫున అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.




# అక్షరమే ఆయుధం ప్రజా సమస్యల పట్ల కదులుతున్న కలం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో మంగళవారం రోజున ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది గత మూడు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ క్రమశిక్షణతో ప్రజా సమస్యల పట్ల వారి సమస్యలను అధికారులకు ప్రభుత్వానికి తెలిసే విధంగా వార్తలు రాస్తూ కలం యోధులు కలం కదుపుతున్నారు కానీ కొందరు పాత్రికేయులు ఎల్లో జర్నలిజం చేస్తూ పత్రిక సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని సంపత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు పదవులు శాశ్వతం కాదు ప్రజా సమస్యల పట్ల స్పందించాలని నిజాలను నిర్భయంగా రాయాలని ప్రెస్ క్లబ్ సభ్యులకు వివరించారు అదేవిధంగా మాదకద్రవ్యాల పట్ల యువత చెడు మార్గంలో వెళుతున్న రని వారిని మార్చడానికి మంచి కథనాలు రాయాలని ప్రెస్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు చిన్నా పెద్ద పత్రిక అంటూ విడదీస్తూ కొందరు పదవుల కోసం ఆశిస్తున్న వారికి ప్రజా సమస్యల పట్ల అవగాహన లేదని ఆయన





అన్నారు నాయకులు అధికారులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అలాంటి వారిని క్షమించేది లేదని అన్నారు కొందరు పాత్రికేయ మిత్రులు ఆత్మ విమర్శన చేసుకోవాలని ఆర్ ఎన్ ఐ సర్టిఫికెట్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి పత్రికలో వర్కింగ్ జర్నలిస్టుగా చేస్తున్న ప్రతివారు జర్నలిస్టులే అని గుర్తుంచుకోవాలని అన్నారు అధికారులు వర్కింగ్ జర్నలిస్టులను వారు పని చేస్తున్నటువంటి పత్రిక ఐడి కార్డులు మాత్రమే చూడాలని అక్రిడేషన్ ప్రామాణికం కాదని తెలిపారు అక్రిడేషన్ ప్రభుత్వ రాయితీలకు మాత్రమే అని గుర్తుంచుకోవాలని ప్రతి అధికారులకు తెలియజేశారు ఇలాంటి తప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్న కొందరి పైన ముఖ్యమంత్రితో మాట్లాడడానికి ఈ మాసంలో సమయము తీసుకున్నామని ఇట్టి సమస్యలపై చర్చించే విధంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలవడానికి సిద్ధంగా ఉన్నామని సమయం ఇచ్చిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా

సంపత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో పోతుల గాంధీ, రెడ్డి మల్ల సత్యనారాయణ, జనగామ రమేష్ ఏర్పుల నారాయణ సుధమల్ల తిరుపతి, మా రేపు భూశంకర్ పుల్లూరి సత్యం మాదాసుదేవరాజ్ రెడ్డి మల్ల నరసయ్య, పండుగబాబు తదితర సభ్యులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ వి గ్రామ కమిటీలు ఎంపిక శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలం







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

ఆమడగూరు మండలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. మహాజన సోషల్ పార్టీ మండల అధ్యక్షులు

యనమల గంగులప్ప ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేశాము ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ వ్యవస్థాపకులుపద్మశ్రీ అవార్డు పొందిన మందకృష్ణమాదిగఆదేశాలమేరకేఆమడగూరుమండల ంలోనిలోకాస్ పల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లోకేష్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మరిమేకల నాగేంద్ర కార్యవర్గ సభ్యులు 18 మందితో ఏర్పాటు చేశాము మహాజన సోషలిస్టుపార్టీ ఎంఎస్పి లోకేష్ పల్లిగ్రామ కమిటీ అధ్యక్షులు మర్రిమేకల ఆదినారాయణ 18 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కమిటీలు ఏర్పాటు చేశాము అదేవిధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దూదరగుట్టపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మర్రి మేకల నరసింహులుమహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్పి మర్రిమేకల లక్ష్మీనారాయణ 18 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది

పూలికుంటపల్లి మహాజన సోషలిస్ట్ పార్టీ పూలికుంట దొడ్డప్ప 18 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా కమిటీలు ఏర్పాటు చేశాము ఈ సందర్భంగా మండల ఎం ఎస్ పి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు గంగులప్ప మాట్లాడుతూడాక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో ముందుకెళ్లాలిజాతీయ నాయకులు పద్మశ్రీ అవార్డు పొందిన మందకృష్ణ మాదిగ ఆదేశాలు ప్రకారం మనమందరము తూచా తప్పకుండా పాటించాలి మాదిగ జాతి కోసం ఏ సమస్యలు వచ్చిన పరిష్కారం చేయాలి డప్పు కళాకారులు చర్మ కళాకారులు పెన్షన్లు 40 సంవత్సరాలు పైన ఉన్న అర్హతలు ఉన్న అందరికీ పెన్షన్లు దరఖాస్తులు అప్లై చేయాలనీ పలు సూచనలుసలహాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాదిగ కుల బాంధవులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలను అరికట్టండికలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన షణ్ముగం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలను అరికట్టాలని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముగం అన్నమయ్య జిల్లా బీసీ సంక్షేమ అధ్యక్షుడు రెడ్డప్ప, కార్యదర్శి సుబ్రహ్మణ్యం తో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందించి జిల్లాలోని అన్ని తహసీల్దార్లకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే సమయంలో నిశితంగా పరిశీలించి సర్టిఫికెట్లు జారీ చేయాలని రాతపూర్వక ఆదేశాలు పంపాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కల్పించిన రిజర్వేషన్లను బీసీ వర్గాలకు పూర్తిస్థాయిలో అందనివ్వకుండా కొన్ని కులాలు దుర్వినియోగం చేస్తున్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, తహసీల్దార్లు, గ్రామ రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. చిత్తూరు జిల్లాలో పెరిక వడబలిజ, కృష్ణబలిజ, సూర్యబలిజ, పెరిక, ఒక్కలిగార తదితర కులాలు లేకపోయినప్పటికీ కొంతమంది కుల సంఘాల నాయకుల వద్ద కుల ధ్రువీకరణ పత్రాలు పొంది, తహసీల్దార్ల వద్ద ఈడిగలుగా, పెరికలుగా, దాసరి కులాలకు చెందిన వ్యక్తులుగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో బీసీ సర్టిఫికెట్లు



పొందుతున్నారని ఆరోపించారు. అలాగే రాజులు అగ్నికుల క్షత్రియులుగా, రెడ్లు వన్నెకాపులుగా, వకిలగరు కర్ణాటక పల్లెకాపులుగా, పల్లెకాపులు రెడ్లుగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు పొంది ఇప్పటివరకు విద్యా, ఉద్యోగ రంగాల్లో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇలాంటి బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి

# కురుడుమలై పురవీధుల్లో ఊరేగిన శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్ణాటక, ఆంధ్ర భార్డర్ లో వేళ్ళ సంవత్సరాలు చరిత్ర గల శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారి రథోత్సవం ఊరేగింపు వైభవంగా జరిగింది.

మంగళవారం ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు వినాయక శాస్త్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం గణనాథుడిని రథంలో ఆశీనులు చేసి రథోత్సవాన్ని పలురకాల పుష్పాలతో అందంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు.



డప్పు వాయిద్యాలు, భక్తి గీతాల నడుమ భక్తులు భారీగా తరలివచ్చి జై గణేష్ నినాదాలతో స్వామి వారికి ఘనంగా స్వాగతం పలికారు.రథోత్సవంను తిలకించడానికి ఆంధ్ర,కర్ణాటక తమిళనాడు నుండి అత్యదికసంఖ్యలో తరలివచ్చారు,

పురవీధుల్లోని ప్రతి వీధిలో మహిళలు హారతులు ఇచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఊరేగింపులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది బందోబస్త్ నిర్వహించడం జరిగింది.భక్తులకు అన్నప్రసాదం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# విశ్వేశ్వరయ్య సేవలు స్ఫూర్తిదాయకం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:



భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా, మంగళవారం మాచర్ల హౌసింగ్ శాఖ కార్యాలయంలో ఇంజనీర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ డీఈ బి. బాలోజీ నాయక్ విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశానికి చేసిన ఇంజనీరింగ్ సేవలు చిరస్మరణీయమన్నారు. మైసూరు సంస్థానానికి 1912 నుంచి 1918 వరకు దివానుగా పనిచేసిన ఆయన, కృష్ణరాజసాగర్ ఆనకట్ట నిర్మాణంలో చీఫ్ ఇంజనీర్‌గా కీలక పాత్ర పోషించారని తెలిపారు. హైదరాబాద్‌ను మూసీ నది వరదల నుంచి రక్షించేందుకు పలు ప్రణాళికలను రూపొందించారని పేర్కొన్నారు.ప్రజలకు ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 1955లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందన్నారు. ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 15ను దేశవ్యాప్తంగా ఇంజనీర్స్ డేగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విశ్వేశ్వరయ్య జీవితం, సేవలు నేటి ఇంజనీర్లకు స్ఫూర్తిదాయకమని అన్నారు.కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఎస్. మరియదాసు, దుర్గి మండల హౌసింగ్ ఏఈ సీహెచ్. రాణి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు తేజ, ఎలీసమ్మ, అమరలింగయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పి టీ సి ఎన్నికలపై అఖిలపక్షం నాయకులతో ఎంపీడీవో సమావేశం



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమీషన్ వారి ఆదేశానుశారం ది.16.09.2026 వ తేదీన 2 వ ఆర్డినరీ మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యుల ఎన్నికలకు సంబందించి పోలింగ్ స్టేషన్ లకు సంబందించి అన్ని రాజకీయపార్టీ ప్రతినిధులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు డి.ఎల్.ఎస్.శర్మ, మండల పరిషత్ అభివృద్ది అధికారి, మండల ప్రజా పరిషత్ ఐ.పోలవరం వారి అధ్యక్షతన మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా మండల పరిషత్ అబివృద్ది అధికారి మాట్లాడుతూ 2 వ ఆర్డినరీ మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు,జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యుల ఎన్నికలకు గాను మండలమునందు 70 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయడమైనదన్నారు. అన్ని గ్రామాలనందు గల పోలింగ్ స్టేషన్ వివరములు వివరించియున్నారు. అందుపై ఏమైన అభ్యంతరములు ఉన్న ఎడల తెలుపవలసినదిగా కోరియున్నారు. సదరు పోలింగ్ స్టేషన్ లిస్టులు పరిశీలించి ఏ విధమైన అభ్యంతరములు లేవని తెలియచేసియున్నారు. ఈ సమావేశం నందు బి జే పి పార్టీ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, టీ డి పి కార్యదర్శి బి.శ్రీరాములు, ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నుండి పి .సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షులు, మండల ప్రజా పరిషత్, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నుండి సలాది రాజా, సీనియర్ నాయకులు, జనసేన వారు పాల్గొనియున్నారు.

# శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం మొత్తం ఆదాయం రూ.6,50,826/-

## కార్యనిర్వాహనాధికారిణి కె. విజయ లక్ష్మి





త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

పెద్దాపురంలో వేంచేసి వున్నా మరిడమ్మ అమ్మవారి దేవస్థానం 30 రోజులకుగాను మొత్తం ఆదాయం రూ.6,50,826/-వచ్చాయనిఆలయ కార్యనిర్వాహనాధికారిణి కె. విజయ లక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుండీల ఆదాయం బంగారం, వెండి కానుకల వివరాలు శ్రీ మరిడమ్మ అమ్మవారి భక్తులు అమ్మవారికి సమర్పించిన హుండీ కానుకలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష, చైర్మన్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, భక్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది మరియు పోలీస్ శాఖ, పెద్దాపురం వారి సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించడం జరిగిందని,అదేవిధంగా హుండీ ఆదాయం మొత్తం రూ.6,21,222/-, అలాగే అన్నదానం ఆదాయం 29,604/-,మొత్తం ఆదాయం కలిపి 6,50,826/- వచ్చాయని, అలాగే కానుకల వివరాలు బంగారం 20 గ్రాములు 050 మిల్లీగ్రాముల వెండి: 1 కిలో 510 గ్రాములు వచ్చాయని, అలాగే అమ్మవారి పట్ల భక్తిశ్రద్ధలతో కానుకలు సమర్పించిన భక్తులందరికీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం తరఫున కృతజ్ఞులని,అలాగే అమ్మవారి ఆశీస్సులు భక్తులందరిపై సదా ఉండాలని ఆమె అన్నారు.ఈ హుండీలు తెరిచే కార్యక్రమంలో వి.వి. పల్లంరాజు , జె.వి.ఓ., కాకినాడ, తనిఖీదారులు వి. ఫణీంద్ర కుమార్ , కె. లక్ష్మణ్ , గ్రేడ్--2, కాకినాడ, 2 టౌన్ శ్రీ నూకాలమ్మ అమ్మవారి టెంపుల్ ఈఓ మరియు పెద్దాపురం గ్రూప్ టెంపుల్స్ ఈఓ కె.జగదీశ్వరరావు పాల్గొన్నారని, ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారిణి కె. విజయ లక్ష్మి తెలిపారు.

# రామవరంలో ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరం







త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

కంటి వెలుగు - జీవిత వెలుగు అనే నినాదంతో రామవరం గ్రామంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు.పిచ్చేటి కృష్ణ (సిరి ఫాస్ట్ ఫుడ్) ఆధ్వర్యంలో మాగంటి వీరభద్రరావు మూడో వర్ధంతి సందర్భంగా మాగంటి వీరభద్రరావు విశ్రాంతి మందిరం వద్ద ఈ శిబిరంలోఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామవరం మాజీ సర్పంచ్ అడబాల వెంకటేశ్వరరావు, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతి రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా పిచ్చేటి కృష్ణ మాట్లాడుతూ సాయి శంకర నేత్రాలయ ఆసుపత్రి,కిరణ్ కంటి హాస్పిటల్, సహకారంతో అత్యాధునిక పరికరాలతో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి రామవరం చుట్టు పక్కల గ్రామాలతో పాటు జగ్గంపేట బూరుగుపూడి నుండి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చారని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా, 15 మందికి కంటి ఆపరేషన్లను చేయాలని వివరించారు. మిగిలినవారికి మందులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, ఏలేశ్వరం లైన్స్ క్లబ్ మెంబర్స్,స్వామి వివేకానంద సేవా సమితి,మాగంటి ఏసుబాబు, మాగంటి శీను, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు పరిచయ కార్యక్రమం



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

పెద్దాపురం, మహారాణి కాలేజీలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో విద్యార్థులకు అందించిన సదుపాయాలు, చేపట్టిన కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు.టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి రాజా సూరిబాబు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కాకినాడ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాథ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన రాజప్ప మరియు రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత రెండు సంవత్సరాల కాలంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి తీసుకున్న చర్యలు, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల గురించి నాయకులు వివరించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా సంబంధిత సమస్యలు, కళాశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అవసరమైన సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ రంగానికి కొత్త దిశ.. నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకారం

## కాకినాడలో ఘనంగా ఏపీ ఫోటోగ్రఫీ అభివృద్ధి సంఘం ప్రమాణ స్వీకారం..





త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అభివృద్ధి సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కాకినాడలోని అంబేద్కర్ కళావేదికలో ఘనంగా జరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తోట చంటిబాబు బాధ్యతలు స్వీకరించగా.. తునికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ముక్తార్ గౌరవ అధ్యక్షులుగా, పప్పు విజయ్ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు ఫోటోగ్రఫీ రంగ అభివృద్ధి, ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ రంగంలో ఎదురవుతున్న సమస్యలు, వృత్తి అభివృద్ధి, ఫోటోగ్రాఫర్ల సంక్షేమం తదితర అంశాలపై కార్యక్రమంలో చర్చించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఫోటో, వీడియో గ్రాఫర్లు పెద్ద సంఖ్యలో ఒకే వేదికపైకి రావడంతో కార్యక్రమం సందడిగా సాగింది.

# వీఆర్ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## ఏలేశ్వరంలో ప్రారంభించిన వీఆర్ఏలసమ్మె




త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

:రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏలేశ్వరం మండల వీఆర్ఏల సంఘం సభ్యులు మంగళవారం సమ్మె ప్రారంభించారు.

ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ, తమ డిమాండ్లు,ఆంధ్రప్రదేశ్లోని వీఆర్ఏ లు అందరికీ తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని, నామినేలుగా పనిచేస్తున్న అందర్నీ, వన్ టైం సెటిల్మెంట్ తో వీఆర్ఏలుగా నియమించాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు 70% ప్రమోషన్స్ కల్పించాలని,మరణించిన వీఆర్ఏ కుటుంబాలలోని వ్యక్తులకు, వయసుతో సంబంధం లేకుండా ఉద్యోగం కల్పించాలని, తమ ఈ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మెను విరమించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఎస్సీ స్మశాన వాటిక పరిసరాల్లో 100 మొక్కలు నాటేందుకు సహకారం

## పర్యావరణ పరిరక్షణకు 'ట్రీస్ వరప్రసాద్' చొరవ.. సంకల్పం హెల్పింగ్ హ్యాండ్ సౌజన్యం





త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

రౌతులపూడి:పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక సేవాకార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్న 'ట్రీస్' వరప్రసాద్ మరో సేవా కార్యక్రమానికిశ్రీకారం చుట్టారు. సంకల్పం హెల్పింగ్ హ్యాండ్ వారి సౌజన్యంతో రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామంలోని ఎస్సీ స్మశాన వాటిక పరిసర ప్రాంతాల్లో 100 మొక్కలు నాటేందుకు సహకారం అందించారు.

ప్రజలకు సేవ చేయాలనే తపన, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే నైజంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న వరప్రసాద్‌కు మొక్కల పెంపకం పట్ల ఉన్న ఆసక్తితో లి'ట్రీస్ వరప్రసాద్'లిగా గుర్తింపు పొందారు. ఈ క్రమంలో సంకల్పం హెల్పింగ్ హ్యాండ్ సహకారంతో రౌతులపూడిలో మొక్కలు నాటే కార్యక్రమానికి సహకరించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.రౌతులపూడి దళిత నాయకుడు బర్రె రాజేశ్వరరావు సహకారంతో జై భీమ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఎస్సీ స్మశాన వాటిక పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు గంటా భాస్కర్, యముల రవికుమార్, తురాల రమణ, నరేష్, ముకే నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం








త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కళాశాల సెమినార్ హాల్ లో మంగళవారం ఈ కార్యక్రమాన్ని అధ్యాపకులు యు. ప్రసన్న కుమారి నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ డా. డి. సునీత విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం, ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. సి ఎఫ్ సి లు వాహన కాలుష్యం వల్ల ఓజోన్ క్షీణిస్తోందని, దీనివల్ల చర్మ క్యాన్సర్, పంట నష్టం జరుగుతుందని వివరించారు. మొక్కలు నాటడం, సోలార్ విద్యుత్ వాడకం ద్వారా ఓజోన్ ను కాపాడాలని సూచించారు.ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడం అవసరమని కాబట్టి విద్యార్దులు ఓజోన్ పొర పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు యై. ప్రవీణ్ కుమార్ డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీ లక్ష్మి, డా. బంగార్రాజు, సతీశ్, కుమారి మేరీ రోజలీనా,పుష్పా, జె సత్యవేణి, యేసు మరియు అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు

# ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 16:

మండలపరిధిలోనిఅన్నిపాఠశాలలప్రధానోపాధ్యాయులతో విద్యాశాఖ అధికారులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలు విద్యా సంబంధిత అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ముఖ్యంగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం), విద్యార్థుల హాజరు శాతం, పాఠశాలల్లో అమలు చేస్తున్న వివిధ విద్యా కార్యక్రమాలు తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు సూచనలు, మార్గదర్శకాలు అందించారు.

విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాలల నిర్వహణకు సంబంధించిన అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులు సూచించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎంఈఓలు కన్నూరి సతీష్‌బాబు, గాడి కొండబాబు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎరకయ్య నాయుడు, సీఆర్పీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కె. రాంబాబు, పి. రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



## శ్రీ వినాయక ట్రస్ట్ ఆధ్వర్యంలో వైభవంగా గణేష్ ఉత్సవాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మర్రి రాజశేఖర్ గారు







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:
శ్రీ వినాయక ట్రస్ట్, చిలకలూరిపేట 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సింగ్ కళ్యాణ మండపం నందు ప్రత్యేకంగా మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిందిగా ట్రస్ట్ కమిటీ సభ్యులు శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ గారిని ఆహ్వానించగా, వారి ఆహ్వానం మేరకు ఆయన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ చంద్రపట్ల మణికుమార్ గారు , కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ గారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం మర్రి రాజశేఖర్ గారు శ్రీ వినాయక ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన మట్టి గణపతిని దర్శించుకుని అలాగే సీతారాముల వారి ప్రతిమలను కూడా దర్శించుకుని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు .ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ గారు మాట్లాడుతూ శ్రీ వినాయక ట్రస్ట్ వారు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి గత తొమ్మిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు సమాజంలో భక్తిని పెంపొందిస్తూ,ఆధ్యాత్మికతను చాటుతూ,పర్యావరణాన్ని కాపాడే గొప్ప సందేశాన్ని సమాజానికి అందిస్తున్నాయని వారి సేవలు అభినందనీయమని అన్నారు. అలాగే ఈ ట్రస్ట్ ఫౌండర్ చంద్రపట్ల మణికుమార్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలు పట్టణములో ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయని అన్నారు . మణికుమార్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో భక్తి, క్రమశిక్షణ తో పాటు సామాజిక బాధ్యత కూడా స్పష్టంగా కనిపిస్తాయి అని అన్నారు. ముఖ్యంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ సందర్భంగా మణికుమార్ గారిని అలాగే ఈ ట్రస్ట్ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు

ఇదే మన ఆధ్యాత్మిక సంప్రదాయాల గొప్పతనానికి, మహిళల భక్తిశ్రద్ధలకు నిదర్శనం అని అన్నారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో చిలకలూరిపేట ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

ట్రస్ట్ కమిటీ సభ్యులు కొల్లా ఉమ మహేశ్వరరావు గారు, రామ్ లక్ష్మణ్ గారు, శేఖర్ గారు తదితరులున్నారు.

ఈ కార్యక్రమంలో వారివెంట మాజేటి నరేంద్ర గారు, సయ్యద్ హిదాయితుల్లా గారు, వేజర్ల కోటేశ్వరరావు గారు, ప్రత్తిపాటి విజయ్ గారు ఉన్నారు .

## మూడు గ్రామాల సర్పంచుల చెక్ పవర్ నిషేధం.
## ఎత్తం సర్పంచ్, ఉప సర్పంచ్ సస్పెన్షన్ -: జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:
నాగర్ కర్నూల్ జిల్లాలో నిబంధునల ఉల్లంఘన, అధికార దుర్వినియోగం, ప్రభుత్వ నిధుల వినియోగంలో అవకతవకలకు సంబంధించి పలువురు ప్రజాప్రతినిధులపై జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. కొల్లాపూర్, పెంట్లవెల్లి, బిజినపల్లి మండలాల పరిధిలోని మూడు గ్రామాల సర్పంచుల చెక్ పవర్‌ను నిషేధిస్తూ కోడేరు మండలం ఎత్తం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ఉత్తర్వులు జారీ చేశారు.అంతేకాకుండా తమకు అప్పగించిన అధికారాలను దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణకు రావడంతో ఆయా గ్రామాల సర్పంచుల చెక్ పవర్‌ను నిషేధిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తెలిపారు.

కోడేరు మండలం ఎత్తం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నిబంధనలకు



విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించి ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు వెల్లడించారు.

గ్రామపంచాయతీలకు ప్రభుత్వం కేటాయించే నిధులను నిబంధనలకు అనుగుణంగా వినియోగించాలని జిల్లా పంచాయతీ అధికారి సూచించారు. ప్రజాప్రతినిధులు తమకు అప్పగించిన బాధ్యతలను నిబంధనల మేరకు నిర్వర్తించాలని ప్రభుత్వ నిధుల వినియోగంలో జవాబుదారీతనం పాటించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.







## త్యాగరాయ గానసభలో 'నామ్ గుమ్ జాయేగా...' సంగీత విభావరి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:
సుబ్బు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో 'ఆల్ టైమ్ బాలీవుడ్ హిట్స్ -- నామ్ గుమ్ జాయేగా...' పేరుతో ప్రత్యేక సంగీత విభావరిని బుధవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా వెంకట దీక్షితులు కళావేదికపై మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది.

పాతతరం నుంచి సంగీతాభిమానులను అలరించిన సుప్రసిద్ధ బాలీవుడ్ గీతాలను పలువురు గాయకులు తమ గానంతో ప్రేక్షకులకు వినిపించనున్నారు. కార్యక్రమంలో అరుణ్ కుమార్, ఎల్. రవి, నాగేందర్, కమలేష్ దేశాయ్, రామకృష్ణ, శ్రీనివాస్ గుడూరి, క్రిస్టోఫర్, రాము బెలే, శశికాంత్ కాయతి, అనంత జ్యోతి, నమ్రత శర్మ, శృతి కయల్, అనూష జి., సోనాలి, మార్గరెట్ సిక్వేరా, పూజా మహేంద్ర తదితర గాయకులు పాల్గొననున్నారు.

సుబ్బు మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకుడు, గాయకుడు రామ సుబ్రహ్మణ్యం శ్రీధరం ఆధ్వర్యంలో ఈ సంగీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయన కిషోర్ కుమార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో పాటు పలు సంగీత పురస్కారాలను అందుకున్నారని పేర్కొన్నారు. అకాడమీ అధ్యక్షురాలు ఎస్. ప్రసన్న లక్ష్మి కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

సంగీత ప్రియులందరికీ ప్రవేశం ఉచితం అని నిర్వాహకులు తెలిపారు. బాలీవుడ్ సంగీతంలోని చిరస్మరణీయ గీతాలను ఒకే వేదికపై ఆస్వాదించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ట్రైనెట్ లైవ్ టీవీతో పాటు సంబంధిత ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు.




## ANR 102వ జయంతి సందర్భంగా 'ఓ... చామంతి ఏమిటే ఈ వింత




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:
తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేసిన దిగ్గజ నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు 102వ జయంతిని పురస్కరించుకుని మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'ఓ... చామంతి ఏమిటే ఈ వింత...' పేరుతో ప్రత్యేక సినీ సంగీత విభావరి--85 కార్యక్రమాన్ని బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు.

చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ వేదికగా సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం కొనసాగనుంది. మల్లెల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షురాలు, గాయని శ్రీమతి మల్లెల వసుంధర సమర్పణలో ఈ సంగీత విభావరిని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాల్లోని చిరస్మరణీయ గీతాలతో పాటు తెలుగు సినీ సంగీతంలోని పలు మధురమైన పాటలను గాయకులు ఆలపించనున్నారని పేర్కొన్నారు. సీనియర్ కళాకారులు, గాయకులు, సంగీతాభిమానులు, సాంస్కృతిక రంగ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని ఏఎన్నార్ సినీ ప్రస్థానాన్ని, ఆయన కళాసేవలను స్మరించనున్నారు.

తెలుగు చలనచిత్ర రంగానికి అక్కినేని నాగేశ్వరరావు అందించిన విశిష్ట సేవలను నేటితరానికి పరిచయం చేయడంతో పాటు పాతతరం సినీ సంగీత మాధుర్యాన్ని ప్రేక్షకులకు మరోసారి అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

అందరికీ ఆహ్వానం పలుకుతూ సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మల్లెల కల్చరల్ అసోసియేషన్ కోరింది. కార్యక్రమాన్ని ట్రైనెట్ లైవ్ టీవీ సహా ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

## త్యాగరాయ గానసభలో 'మ్యూజికల్ నైట్'

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 16:
త్రివేణి సంగమం కల్చరల్ అకాడమీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 'మ్యూజికల్ నైట్ -- సీజన్ 114' కార్యక్రమాన్ని బుధవారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా సుబ్బారావు కళావేదికపై నిర్వహించారు. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సాగిన ఈ సంగీత విభావరిలో పలువురు గాయకులు తమ గానంతో సంగీతాభిమానులను అలరించారు.

కార్యక్రమానికి డా. ఎల్.ఎన్.వై. మురళీధరుడు, కె. భిక్షప గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్రీ వడ్లకొండ వెంకట్రావు అధ్యక్షత వహించగా, సీనియర్ గాయకులు కె. హనుమంతరావు, సుబ్బి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌరవ అతిథులుగా డా. ఎం. రాంబాబు, ఎం. విజయరామ్ రాజు తదితరులు హాజరయ్యారు. గాయకులు వెంకట్ రావు, డా. అరుణ జ్యోతి, ఎ. సరస్వతి, వల్లి కార్తికేయి, రాగ రేఖ, వెంకట లక్ష్మి, జ్యోతి తదితరులు వివిధ గీతాలను ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, విజయవాడకు చెందిన పి. పద్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉష మల్లాది కరావోకే సహకారంతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగింది.




త్రివేణి సంగమం కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీతం, కళల ప్రోత్సాహానికి నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. రాజా రామన్న మాట్లాడుతూ, కళాకారులకు వేదిక కల్పించడం, ప్రతిభను ప్రోత్సహించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## (టీం టైటర్స్ ) ఆధ్వర్యంలో గణేష్ ప్రతిష్ట( ప్రెసిడెంట్ రాజేష) ( వైస్ ప్రెసిడెంట్ సంపత్ )కార్యక్రమంలో పాల్గొన్నారు

సికింద్రాబాద్ ట్రైన్ నైట్ న్యూస్‌సెప్టెంబర్ 16/09/2026
వీరాంజనేయ స్వామి దేవస్థానం ఎదురుగా తన స్నేహితులు ప్రధాన కార్యాలయంలో వినాయకుడి'ని ప్రతిష్ఠించి, కలిసి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ పూజల్లో పాల్గొని, ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగిపోయి సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు.

అందరూ సమిష్టిగా, ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్న ఈ పండుగ.. ఆత్మీయ అనుబంధాన్ని మరింతగా పెంపొందించింది.

ఈ పూజలో కార్యక్రమంలో రాకెలా రాజేష్ , వడ్లకొండ సంపత్ , హనుమంతరావు , సంతోష్ కుమార్ , శ్రీకాంత్ , పండుగల నరేష్ , కుంభం



వేణు , ప్రశాంత్, పునీత్, హేమంత్ , రాజ్ , కార్తికేయ గారు ఇతర ఇతర టీం టైటాన్స్ కుటుంబ సభ్యులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



అలాగే ఫైవ్ ఇయర్స్ సెలబ్రేషన్ కారణంగా టీం టైటిల్స్ లక్కీ డ్రా నిర్వహించబడిందిూ

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136